www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 182 | బుధవారం 28, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




# కార్యకర్తల చెమటతోనే అధికారం



వివరాలు 2లో..

## మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలను ప్రారంభించిన సీఎం రేవంత్

సచివాలయం వేదికగా మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



5లో

- వారి త్యాగం ఎప్పటికీ మరిచిపోను
- కెసిఆర్ మనిషా..మానవ రూపంలో ఉన్న మృగమా..
- ఇన్ని మంచి పనులు చేస్తుంటే కనీసం అభినందించరా..
- దమ్ముంటే ఒక్క సీటు గెలిచి చూపించండి..
- విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తే బిఆర్ఎస్ నాయకులకు కడుపు మండుతుంది..
- అక్రమ కేసులు పెట్టినా కొట్లాడి కుర్చిలో కూర్చున్నాం..
- కేడీ, మోదీ అల్లం బెల్లం లాగా అలయ్ బలయ్ చేసుకున్నారు..
- చేవెళ్ల సభలో సీఎం రేవంత్ హాట్ కామెంట్స్





# తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యం..

- కాస్ట్ బెనిఫిట్ చూడడం సరికాదు
- సిరిసిల్లలో ఆరు మీటర్లు భూగర్భ జలాలు పెరిగాయి..
- కొసరు పని చేయండి..
- కాంగ్రెస్ పాలనపై ధ్వజం..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో

కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎండగట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ 'నిన్న ముఖ్యమంత్రి మాట్లాడుతుంటే ఆశ్చర్యం అనిపించింది.

# బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు షాక్..!

## లీగల్ నోటీసులు పంపిన దీపాదాస్ మున్షీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ షాక్ ఇచ్చారు. ప్రభాకర్‌కు ఆమె లీగల్ నోటీసులు పంపారు. ఇటీవల ఎన్వీఎస్ ప్రభాకర్ కాంగ్రెస్ నేతల నుంచి బెంజ్‌కారు లబ్ధి పొందినట్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేశారని ఆరోపించారు. ఆరోపణల పై రెండురోజుల్లో ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రూ.10కోట్లకు పరువు నష్టం దావా చేయనున్నట్లు దీపాదాస్ మున్షీ హెచ్చరించారు. తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉన్న మాణిక్‌రావు ఠాక్రే స్థానంలో దీపాదాస్ మున్షీని డిసెంబర్‌లో కాంగ్రెస్ నాయకత్వం నియమించింది.





# తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా...

- పొన్నంతో కాంగ్రెస్ మునగడం ఖాయం
- ఎక్కడ నేను ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించలేదు
- నేను ఓడితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా..
- ఒకవేళ నువ్వు ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటావా?
- నన్ను అనవసరంగా గెలుకుతున్నారు..
- జాగ్రత్త బండి ఫైర్

వార్త 2లో



## కేజ్రీవాల్‌కి మరోసారి ఈడీ ఎనిమిదోసారి నోటీసులు

వార్త 2లో

# కేరళలో రెండు అంకెల సీట్లు గెలుస్తాం: ప్రధాని మోదీ



తిరువనంతపురం,అక్షిత ప్రతినిధి :

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కేరళలో బీజేపీకి రెండు అంకెల సీట్లు వస్తాయని ప్రధాని మోదీ అన్నారు. సెంట్రల్ స్టేడియంలో ఎన్డీఏ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేరళ ప్రజల మనోభావాలను, ఆశయాలు నిజం అయ్యేలా చర్యలు తీసుకోవడం తన గ్యారెంటీగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. కేరళ రాష్ట్రాన్ని తమ పార్టీ ఎన్నడూ ఓటు బ్యాంకు రాజకీయాలతో చూడలేదని ఆయన తెలిపారు. 2019లో బీజేపీ ఓట్ల శాతం రెండు అంకెలు దాటిందని, ఇక 2024లో బీజేపీ రెండు అంకెల సీట్లను గెలుచుకోబోతోందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్ల టార్గెట్‌తో పనిచేస్తున్న బీజేపీకి కేరళ కూడా భాగస్వామ్యం అవుతుందని ప్రధాని మోదీ తెలిపారు. సీపీఎం అవినీతికి పాల్పడుతోందని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఢిల్లీలో ఆ పార్టీతోనే పొత్తు పెట్టుకుంటున్నట్లు ఆయన ఆరోపించారు.



## పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా ప్రోత్సాహం..

## హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటే : హరీశ్‌రావు

హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారంలోకి రాగానే, ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పిన కాంగ్రెస్, నేడు మాట తప్పిందని పేర్కొన్నారు.



వార్త 2లో



## రాజకీయ డ్రామాకు తెర లేపిన బండి

- కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి ఎంపీగా ఏం చేశావో చెప్పు
- తల్లి ఎవరికైనా తల్లే..
- రాముడి జన్మంపై నేన్నడూ మాట్లాడ లేదు
- ఓటమి భయంతోనే బండి ఇలాంటి మాటలు
- బండి సంజయ్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం

వార్త 2లో

# తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా...

పొన్నంతో కాంగ్రెస్ మునగడం ఖాయం

ఎక్కడ నేను ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించలేదు

నేను ఓడితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా..

ఒకవేళ నువ్వు ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటావా?

నన్ను అనవసరంగా గెలుకుతున్నారు.. జాగ్రత్త బండి ఫైర్

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

అయోధ్య రాముడి విషయంలో కాంగ్రెస్ నేతలపై తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని బీజేపీ ఎంపీ బండి సంజయ్ స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాహిత యాత్రలో ఎంపీ మాట్లాడుతూ.. "అయోధ్యలో రాముడు జన్మించినట్లు గ్యారెంటీ ఏంటని మీరు ప్రశ్నిస్తే, నేను నా తల్లికి పుట్టినట్టు గ్యారెంటీ ఏంటి అంటే నువ్వెందుకు మీదేసుకుంటున్నావు. నన్ను అనవసరంగా గెలుకుతున్నారు, నేను శాంతియుతంగా ప్రజాహిత యాత్ర చేపడితే మీకేం వచ్చింది. ఎక్కడ నేను ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించలేదు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాల్ విసురుతున్న.. నేను నా విశ్వాసాలతో రాముడు పేరిట ఎన్నికల్లో నిలుచుంటా, నువ్వు నీ వాదనతో నీ అభ్యర్థిని నిలబెట్టు. నేను ఓడితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా.. వ్యాపారం చేసుకుని బతుకుతా, మళ్ళీ రాముడని, హిందూ మతమని మాట్లాడను. ఒకవేళ నువ్వు ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటావా? పొన్నంతో రేవంత్ రెడ్డి జాగ్రత్తగా ఉండాలి. మొదటి నుంచి రేవంత్ రెడ్డిని వ్యతిరేకించిన వారిలో పొన్నం ఉన్నారు. ఇలాంటి అలజడులలో రేవంత్‌ను ఇరికించి ఆయన పదవి కిందకి నీళ్ళు తేవచ్చు. బీఆర్ఎస్‌లో కేటీఆర్, కాంగ్రెస్‌లో పొన్నంలు మోపైండ్లు. కేటీఆర్ వాగుడుతో బీఆర్ఎస్ మునిగింది.. పొన్నంతో కాంగ్రెస్ మునగడం ఖాయం" అంటూ బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు.

# రాజకీయ డ్రామాకు తెర లేపిన బండి

కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి ఎంపీగా ఏం చేశావో చెప్పు

తల్లి ఎవరికైనా తల్లే..

రాముడి జన్మంపై నేన్నడూ మాట్లాడ లేదు

ఓటమి భయంతోనే బండి ఇలాంటి మాటలు

బండి సంజయ్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

అయోధ్య రాముడి జన్మంపై బీజేపీ ఎంపీ బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అయో ధ్య రాముడి విషయంపై కాంగ్రెస్ నేతలపై తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని బండి స్పష్టం చేయగా.. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా స్పందిస్తూ బీజేపీ ఎంపీపై విరుచుకుపడ్డారు. బండి సంజయ్ రాజకీయ డ్రామాకు తెర లేపారని మండిపడ్డారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి ఎంపీగా ఏం చేశావో చెప్పి యాత్ర చేయాలని తాను అన్నట్లు తెలిపారు.

**తల్లి ఎవరికైనా తల్లే..**

" రాముడి జన్మంపై నేన్నడూ మాట్లాడ లేదు. నేనని మాటను నాకు ఆపాదిస్తూ తల్లి జన్మపై మాట్లాడటం దుర్మార్గం. తల్లి ఎవరికైనా తల్లే.. అలాంటి మాటలు తప్పు.. మేమేవరం ఆయన యాత్రను అడ్డుకోవడం లేదు. బండి మాటలను మీరు సమర్థిస్తున్నారా అని నేను బీజేపీ అధ్యక్షుడిని అడుగుతున్న. కరీంనగర్ అభివృద్ధికి సంబం ధించి బహిరంగ చర్చకు నేను సిద్ధం. ఓటమి భయంతోనే బండి ఇలాంటి మాటలు మాట్లాడుతూ రెచ్చగొడుతు న్నారు. హిందూ గాల్లు బొందుగాల్లు అని కేసీఆర్ అన్న మాటలను ఎలా రాజకీయంగా వాడుకున్నవో, ఇప్పుడు అమ్మ గురించి నువ్వు మాట్లాడిన మాటల్తో నీ రాజకీయ జీవితం అంతరించిపోవడం ఖాయం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలను ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

సచివాలయం వేదికగా మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పేదలపై భారం తగ్గించాలని రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఉచిత కరెంట్ ఇస్తామన్నారు. అర్హత ఉండి ఎవరైనా దరఖాస్తు చేయకపోయి ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు. మండల కార్యాల యాల్లోకి వెళ్లి ప్రజాపాలన అధికారికి ఎప్పుడైనా దరఖాస్తు ఇవ్వొచ్చు అని సీఎం సూచించారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, ఇవాళ మరో రెండు గ్యారెంటీలను ప్రారంభించామని తెలిపారు.

# హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటే : హరీశ్‌రావు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

హామీల అమలుపై మాట మార్చుడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారంలోకి రాగానే, ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్దీకరణ చేస్తామని చెప్పిన కాంగ్రెస్, నేడు మాట తప్పిందని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పేరిట ఫీజు వసూలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందన్నారు. నో ఎల్ఆర్ఎస్ – నో బీఆర్ఎస్ అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి ఇప్పుడు ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు వసూలు చేస్తామనడం కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలకు నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి



ఉన్నా, గతంలో చేసిన ప్రకటనలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్‌ను ఎలాంటి ఫీజులు లేకుండా అమలు చేయాలి. లేదంటే మోసపూరిత హామీ ఇచ్చినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నా అని హరీశ్‌రావు తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యం..

కాస్ట్ బెనిఫిట్ చూడడం సరికాదు

సిరిసిల్లలో ఆరు మీటర్లు భూగర్భ జలాలు పెరిగాయి..

కొసరు పని చేయండి..

కాంగ్రెస్ పాలనపై ధ్వజం..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎండగట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ 'నిన్న ముఖ్యమంత్రి మాట్లాడుతుంటే ఆశ్చర్యం అనిపించింది. వర్షాలు బాగాపడ్డాయని ఒకాయన.. బోర్‌వెల్స్ పెరిగాయని ఒకాయన. రైతులు బోర్‌వెల్స్ ఎప్పుడు వేస్తరు? భూగర్భజలాలు పెరిగితేనే కదా? భూగర్భజలాలు పెరుగకపోతే కొత్త బోర్లు వేస్తరా? భూగర్భ జలాలు పెరిగినయ్.. చెరువులు నిండినయ్. వాగులు నిండినయ్ కాబట్టే ఇవాళ ఈ జలవిజయాలు కాళేశ్వరం పుణ్యం అనే మాట నేను రైతులకు చెబుతున్నా. కాళేశ్వరం కింద ఉండే బరాజ్‌లు, రిజర్వాయర్‌లు నిండిన ఫలితం.. భూగర్భ జలాలు పుష్కలంగా పెరిగిన ఫలితం' అని తెలిపారు.

**సిరిసిల్లలో ఆరు మీటర్లు భూగర్భ జలాలు పెరిగాయి..**

'కాళేశ్వరంలో భాగంగా మిడ్ మానేరు జంక్షన్‌గా మారిన మా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆరు మీటర్లు భూగర్భ జలాలు పెరిగాయి. ఈ విషయాన్ని లాల్ బహదూర్‌శాస్త్రి నేషనల్ అకాడమీ తెలిపింది. యువ ఐఏఎస్‌లకు పాఠాలు చెబుతారో.. వాటర్ కాన్జర్వేషన్ మీద కాళేశ్వరం ప్రాజెక్టు క్లాసిక్ ఎగ్జాంపుల్ అని పాఠాలుచెప్పే స్థాయికి కాళేశ్వరం ద్వారా సాధించిన విజయం, రిజిస్టర్ అయిన విషయాన్ని గుర్తు చేస్తున్నాం. కాళేశ్వరంతో పాతాళగంగ పైకి వచ్చింది. హైదరాబాద్‌కు మంచినీళ్ల కరువు అనే లేకుండా భరోసా ఇచ్చిన అమృత వాహిని కాళేశ్వరం. దీనిపై ఇవాళ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నరు. అసెంబ్లీలో రిపోర్టు పెట్టారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం లేదు. కాస్ట్ బెనిఫిట్.. బెనిఫిట్ టూ కాస్ట్, వయోబులిటి అని మాట్లాడితే అర్థం ఉంటుంది. తెలంగాణలో ప్రత్యామ్నాయం లేదు. నీళ్లు కావాలంటే ఎత్తిపోయాల్సిందే తప్ప వేరే మార్గం లేదు. పబ్లిక్ యుటిలిటీ.. లక్షల, కోట్ల మంది ప్రజలకు సంబంధించిన జీవితాలతో ముడిపడి ఉన్న ప్రాజెక్టులకు.. ఇవాళ కొందరు మాట్లాడే మాటలు.. వయోబులిటి ఉందా? లేదా? పాయింట్ ఏంటంటే.. కాళ్లు అడ్డం పెడితే నీళ్లు వచ్చే పరిస్థితి తెలంగాణలో లేదు' అన్నారు.




తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యం..

'ప్రాజెక్టులు కట్టి ఎత్తిపోసుకుంటే మన బీళ్లకు నీళ్లు రావు.. ఇది వాస్తవం. మన భౌగోళిక పరిస్థితి అలా ఉంది. అందుకే ఎంత ఖర్చయినా సరే.. ఎత్తిపోతలే శరణ్యం తప్ప.. తెలంగాణకు వేరే మార్గం లేదు. ఉదాహరణకు గల్ఫ్ దేశాలను తీసుకుంటే.. సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యూఏఈలో తాగునీరు లేదు. తాగునీరు లేదని ఊరుకోం కదా? సముద్రం నీళ్లు ఉన్నయ్. వాటిలో ఉప్పును డిసాలినేషన్ చేసి.. ఎంత ఖర్చయినా మంచినీళ్లు తాగాల్సిందే తప్పా.. వేరే మార్గం లేదు కదా? వయోబులిటీ లేదు.. కాస్ట్ బెనిఫిట్ రేషియో చూస్తే డిసాలినేషన్ ప్లాంట్ పనికిరాదు అంటే నీళ్లు లేక సచ్చిపోతరు. తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి. బీళ్లుగా మారిన తెలంగాణ పొలాలు.. దశాబ్దాల పాటు జరిగిన ఉద్యమాలు.. తెలంగాణలో రైతులకు జరిగిన అన్యాయం. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని.. ఎంత ఖర్చయినా సరే ఎత్తిపోతలే శరణ్యమని ఒక కామన్ సెన్స్ ఉండెకాబట్టే.. ఇంజినీర్లు చెప్పారు కాబట్టే మనం ఎత్తిపోతల పథకాలు చేసుకున్నాం. దశాబ్దాల పాటు కరువు కోరల్లో చిక్కుకున్న తెలంగాణకు ఉపశమనం లభిస్తే దాన్ని దేనితో విలువ కడుతరు? ఏ రకంగా లాభంపై అధ్యయనం చేస్తరు? కాకి లెక్కలు వేసి మాట్లాడితే సరిపోదు కదా? దశాబ్దాల పాటు తెలంగాణ జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీచేయాలి? ఒక మూషంపల్లిలో బోర్ల రాంరెడ్డి 54 బోర్లకు పెట్టిన ఖర్చు ఎవరి ఖాతాలో వస్తారు ? దాని వయోబిలిటీ ఏంది? కాస్ట్ బెనిఫిట్ మాటకే వస్తే దేశంలో ప్రభుత్వ హాస్పిటల్స్ కట్టకూడదు. అందులో వయోబిలిటీ కనపడదు. ఐఐటీలు కట్టకూడదు. ఐఐఎంలు పెట్టకూడదు. వయోబిలిటీ రాదు. ప్రైవేటు కాలేజీలతో ఫర్ ప్రాఫిట్. ప్రభుత్వం ప్రాఫిట్ ఫర్ ఇన్‌స్టిట్యూషన్' అన్నారు.

**కాస్ట్ బెనిఫిట్ కొలమానం సరికాదు..**

'అత్యంత పేదరికంలో ఉన్న రైతాంగానికి సంబంధించిన ప్రాజెక్టులను ఇవాళ కాస్ట్ బెనిఫిట్ అనే కొలమానంతో చూడడం సరికాదు. ఇవాళ ఎవరైతే కాళేశ్వరాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నరో.. కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్ అని.. వారందరికీ చేసే విజ్ఞప్తి.. ఆకలికేకల తెలంగాణ ఇవాళ అన్నంగిన్నెగా మారిన మాట వాస్తవం కాదా? దేశానికి అన్నపూర్ణగా మారిన మాట వాస్తవం కాదా? 24లక్షల టన్నుల ధాన్యం సేకరించే తెలంగాణలో ఇవాళ 3.50కోట్ల టన్నుల ధాన్యం పండుతున్న మాట వాస్తవం కాదా? తెలంగాణ భారతదేశానికే ధాన్య భాండాగారంగా మారిన మాట వాస్తవం కాదా? ఎఫ్‌సీఐ ప్రొక్యూర్‌మెంట్ లెక్కుల కాళేశ్వరం సాధించిన విజయానికి. ఆనాడు ఎకరం రూ.3లక్షల పలుకని భూముల ధర.. నేడు రూ.30లక్షలు అయ్యింది వాస్తవం కాదా? ఇది మ్యాజిక్‌తో అయ్యిందా? నీళ్లు రాకుండానే.. పంటలు పండకుండానే భూముల ధరలు పెరిగాయా ?' అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.

**కాంగ్రెస్ పాలనపై ధ్వజం..**

'సన్నాయి నొక్కులు నొక్కుతున్నరు రేవంత్‌రెడ్డి.. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. రూ.93వేలకోట్లు ఖర్చు పెట్టి 90వేల ఎకరాలకు అని మాట్లాడుతున్నరు. ఎస్సారెస్పీ కట్టిన తర్వాత 11 సంవత్సరాలకు 25వేల ఎకరాలకు నీరిచ్చింది కాంగ్రెస్. నాగార్జున సాగర్ కట్టిన 12 సంవత్సరాల తర్వాత 98వేల ఎకరాలకు నీరు వచ్చింది. కల్వకుర్తి ప్రాజెక్టులో 30 సంవత్సరాల తర్వాత 13వేల ఎకరాలకు నీరు వచ్చాయి. ఇవాళ కాళేశ్వరంలో మల్లన్న సాగర్‌లో 50 టీఎంసీలు. కొండపోచమ్మ సాగర్‌లో 15 టీఎంసీలు. ఈ రెండింటితోనే రెండు పంటలు పంటలు కలుపుకుంటే.. 13లక్షల ఎకరాలకు నీరిచ్చే పరిస్థితి ఉంది. మేం రిజర్వాయర్‌లు కట్టాం.. మీరు ప్రవాహ కాలువ, డిస్ట్రిబ్యూషన్ కాలువలు కడితే బ్రహ్మాండంగా నీళ్లు ఇవ్వొచ్చు' అన్నారు.

**కొసరు పని చేయండి..**

'ఏనుగెళ్లింది.. తోక చిక్కింది అన్నటు.. అసలు మేం చేశాం.. మీరు చేయాల్సింది కొసరు పని. దాన్ని చేయకుండా బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారో.. వారిని ఆలోచించమని కోరుతున్నా. ఇన్ని తప్పుడు లెక్కలు చెప్పినా.. మొన్న రాష్ట్ర ప్రభుత్వమే శాసనసభలో ఇచ్చిన నివేదిక చూస్తే 20లక్షల ఎకరాలకు నీరు వచ్చాయని చెప్పారు. స్థిరీకరణ, కొత్త ఆయకట్టు చూస్తే 20లక్షల ఎకరాలకు నీరిచ్చామని ఒప్పుకున్న పరిస్థితి. ఛలో మేడిగడ్డ కార్యక్రమం తీసుకున్నాం. మార్చి 1న ఉదయం 8.30గంటలకు పార్టీ శాసనసభ్యులు, మండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలం తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి వెళ్తాం. మొదటి రోజు మేడిగడ్డ వెళ్తాం. ఆ తర్వాత తెలంగాణ కామధేనువుగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టును దశల వారీగా తెలంగాణ ప్రజలకు మరోసారి ఆవిష్కృతం చేస్తూ.. వాళ్ల మనసులో ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ.. కాళేశ్వరం అంటే ఒక బరాజ్ కాదు.. ఎంత సమగ్రమైన ప్రాజెక్టో వారికి వివరించి ముందుకెళ్తాం' అని కేటీఆర్ అన్నారు.

# హామీల అమలులో నిబద్ధత



ప్రతి అర్హునికి పథకాలు

అందడమే ప్రజాపాలన ఉద్దేశం

మహిళల కళ్లల్లో ఆనందం చూడడమే లక్ష్యం

సోనియమ్మ మాట ఇచ్చారంటే అది శిలాశాసనమే..

తప్పుడు ప్రచారం చేస్తున్నారు

సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పేదల ఇంట్లో వెలుగులు నింపేందుకు సోనియాగాంధీ ఆరు గ్యారంటీలను తెలంగాణ ప్రజలకు అంకితమిచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం సచివాలయంలో అభయహస్తం గ్యారంటీల ప్రారంభ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... సోనియాగాంధీపై విశ్వాసంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు. నిజమైన లబ్ధిదారులకు, అర్హులకు పథకాలను అందించడమే ప్రజాపాలన ఉద్దేశమని చెప్పుకొచ్చారు. అందులో భాగంగా ఇవాళ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలు ప్రారంభించుకుం టున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా పథకాలను సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించుకుంటున్నామన్నారు. మహిళల కళ్లలో ఆనందం చూడాలనే రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. పేదలకు పథకాలు చేరేలా అధికారులు విధి విధానాలు రూపొందించారన్నారు. ఆర్థిక నియంత్రణ పాటిస్తూ పేదలకు ఇబ్బంది కలగకుండా పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. హామీలు అమలు చేయడంలో తమ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని స్పష్టం చేశారు. తండ్రీ కొడుకులు, మామా అల్లుళ్లు తప్పుడు ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సోనియమ్మ మాట ఇచ్చారం టే అది శిలాశాసనమన్నారు. సోనియా గాంధీ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్న శ్రీరాంరెడ్డి

**వేములపల్లిఅక్షితప్రతినిధి :**

పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్న ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి అనిరావులపెంట బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తరికొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారంగ్రామానికి చెందినసాగర్లవెంకన్న-మల్లేశ్వరి దంపతుల కుమార్తె సింధు వివాహం సందర్భంగా రావులపెంట ఎంపిటిసి నంద్యాల శ్రీరాంరెడ్డి అందిస్తున్న శ్రీరామకళ్యాణ కనుక ను బిఆర్ఎస్ గ్రామశాఖఆధ్వర్యంలో ఎంపిటిసి నంద్యాల శ్రీరాంరెడ్డి చేతుల మీదగాఅందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చంద్రయ్య,తాజామాజీ ఉప సర్పంచ్ తరి సైదులు,మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు పసుల రమేష్, విద్యా కమిటీ మాజీ చైర్మన్ లు ఉత్తర్ల వెంకన్న, రావుల శీను, నాయకులు శీలం జగన్, వంగాల సంజీవచారి, సైదులు, పి. సైదులు,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కత్తుల సైదులు, పిల్లి సైదులు, మధ్యబోయిన నారాయణ, సంతోష్ రెడ్డి, రవి, మట్టయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# కేజ్రీవాల్‌కి మరోసారి ఈడీ ఎనిమిదోసారి నోటీసులు

**హైదరాబాద్ ,అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ మద్యం కేసులో మనీలాండరింగ్ కి సంబంధించి విచారణకు మార్చి 04న రావాలని పేర్కొంది. ఇలా కేజ్రీవాల్ కి ఈడీ సమన్లు ఇవ్వడం ఇది ఎనిమిదో సారి. ఏడోసారి ఇచ్చిన నోటీసుల గడువు ముగిసిన మరుసటి రోజునే మరోసారి సమన్లు జారీ కావడం గమనార్హం. ఢిల్లీ మద్యం కేసులలో అరవింద్ కేజ్రీవాల్ కి నవంబర్ 2న ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మొదటిసారి సమన్లు జారీ చేసింది. అనంతరం వరుసగా నోటీసులను పంపిస్తున్నప్పటికీ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మాత్రం హాజరు కావడం లేదు. ఈ వ్యవహారం న్యాయస్థానం పరిధిలో ఉన్న తరుణంలో ఈడీ నోటీసులు పంపించడం చట్టవిరుద్ధమని వాదిస్తున్నారు. ఇలా పదే పదే సమన్లు జారీ చేయడం సరికాదని.. కోర్టు ఆదేశాలు వెలువడే వరకు ఓపికతో వేచి ఉండాలని ఈడీని ఆప్ కోరింది. తాజాగా మరోసారి సమన్లు జారీ అయ్యాయి. ఈ కేసులో విచారణ తరువాత జారీ చేసిన నోటీసులకు సీఎం స్పందించకపో వడంతో ఈడీ కొద్ది రోజుల క్రితం కోర్టును ఆశ్రయించింది. ఈ ఫిర్యాదు పై ఇటీవలే కోర్టు నోటీసులు జారీ చేయడంతో కేజ్రీవాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. అభ్యర్థన మేరకు తదుపరి విచారణకు మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది.

# పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా ప్రోత్సాహం..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రతిష్టాత్మక 21వ బయో ఆసియా సదస్సుకు హైదరాబాద్ వేదిక అయిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా-2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు 40వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొత్త ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. పారిశ్రామికవేతలకు ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త జీవ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకోస్తామని చెప్పారు. కేవలం పరిశ్రమల స్థాపనే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని ఉద్యోగాల కల్పన చేసే విధంగా పాలసీ రూపొందిస్తామన్నారు. రాష్ట్రాన్ని నైపుణ్య శిక్షణ కేంద్రంగా మార్చేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించేలా తగిన శిక్షణ ఇచ్చేలా విధానం రూపొందిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

# ఎస్.ఐ విజయ్‌కుమార్‌ను సత్కరించిన పోలీస్ కమిషనర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఈ నెల 12వ తేదిన నుండి 16వ తేదివరకు నిర్వహించిన 12వ ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో సైటిఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెష్టిగేషన్ ఫోటోగ్రఫీ విభాగంలో స్వర్ణపతకాన్ని సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎస్.ఐ విజయ్‌కుమార్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పతకాన్ని గెలిచిన ఎస్.ఐ విజయ్‌కుమార్‌కు ముందుగా అభినందనలు తెలియజేస్తూ, ఇలాంటి పోలీస్ డ్యూటీ మీట్ల ద్వారా పోలీస్ అధికారులు పోలీస్ విధుల్లో మరింత రాణించేందుకు దోహదపడుతాయని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏ. సిపి





గా నూతనముగా బాధ్యతలు చేపట్టిన ఏసీపీ సత్యనారాయణ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బరిలో యాకుబ్ మియా



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బరిలో నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామానికి చెందిన కరుడగట్టిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ యాకుబ్ మియా రేసులో ఉన్నానని తెలిపారు.గత 20 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీకీ విధేయుడిగా పనిచేస్తున్నానని బీసీ మైనార్టీ వర్గానికి చెందిన తనకు అన్ని అర్హతలు ఉన్నాయని మంత్రి పొంగులేటి అనుచరుడిగా గతంలో ఖమ్మం ఎంపిగా గెలుపు కోసం కృషి చేశానని మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో సైతం నిస్వార్ధంగా శీనన్న గెలుపుకి కృషి చేశానని తనకు మార్కెట్ చైర్మన్ పధవి కి అర్హత ఉన్నదని ఈసారి మైనార్టీలలో తనకే ఇవ్వాలని కోరుతున్నారు.ముస్లిం మైనార్టీలు పూర్తిగా కాంగ్రెస్



పార్టీకి మద్దతు తెలుపుతున్నారని మైనార్టీలకు పదవులలో వివక్ష కోనసాగుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చరిత్రలో మైనార్టీ వర్గానికి న్యాయం చేసి తనకే చైర్మన్ ఇవ్వాలని కోరుతున్నారు.

# శెట్టి రంగారావు ని పరామర్శించిన మారిశెట్టి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగర ప్రముఖులు కాపు సంఘం నేత జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శెట్టి రంగారావు ని పరామర్శించిన నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు.శెట్టీ ఆరోగ్యం యోగ క్షేమములు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.శెట్టి ని పరామర్శించిన వారిలో రిటైర్మెంట్ డి యస్ పి కే దాస్ నర్సయ్య చీర్ల కోటేశ్వరరావు అంబాల రామలక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

ఈనెల 28 నుంచి ప్రారంభమయ్యే తెలంగాణ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు నాంపల్లి ప్రభుత్వ



జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెన్డెంట్ ఈ. రజనీకాంత్, ఈ సంపత్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరంలో 391 మంది ద్వితీయ సంవత్సరంలో 397 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. బుధవారం మొదటి సంవత్సరం తెలుగు ఉర్దూ అరబిక్ పరీక్షలు జరగనున్నట్లు వారు తెలిపారు. పరీక్షలలో ఒక నిమిషం నిబంధన ఉన్నందున విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని వారు తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని రకాల వసతులు కల్పించినట్లు వారు తెలిపారు.

# దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులు కుంటలు నింపాలి....

## సుంచు విజేందర్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు....

## తాసిల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు.....






**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలలోని చెరువులను కుంటలను దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని నింపి రైతుల పంటలకు నీరు అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున సిపిఎం ఆధ్వర్యంలో, బచ్చన్నపేట మండలంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులను కుంటలను నింపాలని కోరుతూ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఉన్న 9 పెద్ద చెరువులు 30 పైగా ఉన్న చిన్న చెరువులను, కుంటలను నింపి ఎండిపోతున్న పంటలకు నీరు అందించి రైతాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే వేసవికాలం సమీపిస్తున్న సందర్భంలో రెండు నుంచి మూడు మీటర్ల లోతు భూగర్భ జలాలు అడుగంటిపోయి కరువు ఏర్పడే ప్రమాదం ఉందని వారన్నారు. బచ్చన్నపేట ప్రాంతంలో వరి పంట మొక్కజొన్న పంటలు ప్రధాన పంటలుగా ఉన్నాయని బోర్ బావులు వ్యవసాయ వాగుల ద్వారా 20 వేల హెక్టార్లలో భూమిని సాగు చేస్తున్నారని బచ్చన్నపేట ప్రాంతం దక్షిణ భారతదేశంలోని ఎత్తైన ప్రాంతంగా ఉండడం వల్ల భూగర్భ జలాలు తొందరగా అడుగంటిపోయే ప్రమాదాలు ఉన్నాయని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల పంటలు ఎండిపోకుండా రైతన్న గారికి సాగునీరు అందించి ఆదుకోవాలని వారు కోరారు. గతంలో వడగండ్ల వాన ద్వారా వేలాది ఎకరాల పంటలు నష్టపోయి ఉన్నారని ఇప్పటివరకు రైతులకు పంట నష్టపరిహారం అందలేదన్నారు. ప్రభుత్వ అధికారులను అడిగితే ఎనిమిరేషన్ జరిగిందని ప్రభుత్వం దగ్గర నుండి నిధులు విడుదల కావడం లేదన్నారు ఇప్పటికైనా కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వడగండ్ల వాన ద్వారా పంటలు నష్టపోయిన రైతన్నకి ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో రైతన్న సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మినలాపురం ఎల్లయ్య, బైరగోని బలరాం, తాడెం రాములు, పర్వతం నర్సింలు, జ్ఞానయ్య, కడకంచి మల్లేశం, అమ్మరాజు నర్సింలు, లక్ష్మి ,రాజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులుగా ఏటి ఆంజనేయులు

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలంలోని పాలమాకుల గ్రామానికి చెందిన ఏటి ఆంజనేయులు ను సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియమకా పత్రాన్ని జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజు వాట్సాప్ ద్వారా పంపించారు అన్నారు.ఈ సందర్భంగా ఏటి ఆంజనేయులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ప్రతి పౌరునికి భారత్ వంటి అనేక ప్రజాస్వామ్య దేశాలలో సమాచార హక్కు ప్రాథమిక హక్కులలో భాగంగాను అత్యంత విలువైన మానవ హక్కుగా గుర్తించి ఈ హక్కును ఉపయోగించి ప్రతి పౌరుడు ప్రభుత్వ పనితీరును నిశితంగా గమనించడానికి ప్రభుత్వం నుండి



జవాబు దారితనాన్ని రాబట్టి తద్వారా ప్రభుత్వ యంత్రాగం తన పనితీరును మెరుగు పరుచుకోవడానికి ప్రభుత్వం మరియు అధికార కార్యకలాపాలలో పారదర్శకత పాటించడానికి కృషి చేస్తువుంది అన్నారు. ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించి వారిని చైతన్య చైతన్య పరచవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు ఈ చట్టాన్ని సమర్ధవంతంగా వినియోగించుకునే నేర్పును వారికి కలిగ తనకు ఇంతటి బాధ్యత ఇచ్చినటువంటి జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# చెరువులను, ప్రభుత్వ భూములను కాపాడండి - జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర రెడ్డి...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



చెరువులను, ప్రభుత్వ భూములను కాపాడాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డిని కోరారు. అభివృద్ధి పేరుమీద ఒకవైపు, లేక్ బ్రీజ్, లేక్ వ్యూల పేరుమీద మరోవైపు కార్పోరేట్ సంస్థల కుట్రపూరిత అభివృద్ధి కార్యక్రమాలు చెరువులను అన్యాక్రాంతం చేస్తున్నాయని కసిరెడ్డి భాస్కరరెడ్డి తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. అభివృద్ధి పేరుమీద చెరువుల్లో నీరులేకుండా చేయడం వల్ల పరిసర ప్రాంతాల బోర్లు ఎండిపోయి వచ్చే ఎండాకాలంలో నీటి సమస్య తీవ్రమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని జనం కోసం తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. చెరువుల్లో జీహెచ్ఎంసీ గుడ్డిగా పర్మీషన్ ఇవ్వడాన్ని నిరోధించాలని జనం కోసం తహసీల్దార్ ను కోరింది. నల్లగండ్ల పెద్ద చెరువు కబ్జాలపై ఆపర్ణ సంస్థపై చర్యలు తీసికొని, చెరువును కాపాడాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిప్యూటీ కలెక్టర్ కం తహసీల్దార్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

# బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించాలి....!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బీసీకి కేటాయించాలని బచ్చన్నపేట కాంగ్రెస్ మండల నాయకులు సందెల రాములు జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డికి విన్నవించుకున్నారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు కులగన మార్పుగా, బచ్చన్నపేట మండల అధ్యక్షులు బీసీలకు ఇవ్వాలని మండల బీసీ వర్గాలు కోరుకుంటున్నాయి. ఇంతకు మునుపు మండలంలో రెండుసార్లు రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వడం జరిగినది ఈ సారి కచ్చితంగా బీసీకే మండల అధ్యక్షుడు ఇవ్వాలని, జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని విన్నవించుకుంటున్నాము...



# అస్తవ్యస్త పార్కింగ్.. అవస్థలు పడుతున్న ప్రజానీకం..!

## - ప్రధాన రహదారులపైనే వాహనాదారులు పార్కింగ్..!





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట పట్టణంలో ప్రధాన రహదారులన్నీ పార్కింగ్ అడ్డాలుగా మారాయి. ఎవరి పట్టింపు లేక వాహనాదారులు రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. అసలే ఇరుకు రోడ్లు.. ఆపై ద్విచక్రం వాహనాల పార్కింగ్‌తో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ట్రాఫిక్‌కు కూడా తరచూ అంతరాయం కలుగుతుంది.వాహనాల సంఖ్య సైతం ఏటేటా పెరుగుతూ వస్తుంది.వ్యాపారం, ఉద్యోగం, చదువుకోవడానికి, క్రయవిక్రయాల నేపథ్యంలో వందలమంది ద్విచక్ర వాహనాలతో రామన్నపేట పట్టణానికి వస్తుంటారు. గంటల తరబడి వాహనాల పార్కింగ్‌తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామన్నపేట పట్టణ కేంద్రంలో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ లో భాగంగా కొన్ని దుకాణాలు అధికారులు కూల్చివేశారు. టిపిన్ సెంటర్, టీ సెంటర్, వివిధ దుకాణాలు రోడ్డుకు ఇరువైపులా వెలిశాయి. దింతో ఆయా దుకాణ సముదాయల వద్ద ట్రాఫిక్ సమస్య చెస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.రోడ్డుపై వాహనాలు నిలపడం వాళ్ళ భారీ ప్రమాదాలు జరిగే వీలుందని ,ఇప్పటికైనా అధికారులు,పోలీస్ లు స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# బిజేపి ప్రజా హిత యాత్రలో ప్లెక్సీ రాజకీయం దాడులు





**వరంగల్, అక్షిత బ్యూరో:**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేపడుతున్న ప్రజాహిత యాత్ర హన్మకొండ జిల్లాలో ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో కొనసాగు తోంది. భీమదేవరపల్లి మండలంలో ప్రజాహిత యాత్ర సాగుతున్న నేపథ్యంలో ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో బండి సంజయ్ ప్లెక్సీలను బీజేపీ నాయకులు ఏర్పాటు చేశారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు ప్లెక్సీల్లో ' కాదు కాదురా సన్నాసి' అని రాయడం చర్చనీయాంశమైంది.

**ప్రజాహిత యాత్ర పై టమాటాలతో దాడి**

హుస్నాబాద్ రాములపల్లి గ్రామంలో ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్ర పై టమాటాలతో దాడి చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.

# విధ్యార్దులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

## -ఎస్సీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం నందు నూతనంగా ప్రభుత్వం నుంచి ఇవ్వబడిన డెస్క్ టాప్ కంప్యూటర్ ని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో జిల్లా కలెక్టర్ చొరవతో ఇప్పటికే చాలా వసతిగృహాలకు కంప్యూటర్లు ఇవ్వడం జరిగిందని త్వరలోనే జిల్లాలోని మిగతా వసతి గృహాలకు కంప్యూటర్లు పంపిణీ చేసి విద్యార్థులకు మరియు ఆఫీస్ అవసరాలకు అందుబాటులో ఉంచుతా మని అదే విధంగా అన్ని వసతి గృహాలకు ప్రింటర్స్ కూడా అందజేస్తామన్నారు. వీటన్నిటి ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విజ్ఞానాన్ని సంపాదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి పరిశ్రమల శాఖ డిస్టిక్ మేనేజర్ అజయ్ కుమార్ ఎస్బిఐ మేనేజర్ రవీందర్ వసతి గృహ సంక్షేమ అధికారులు కోటపాటి రుక్మారావు ఎస్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


## సంపాదకీయం...

# ఇటు లౌకిక వేదికలు..అటు బిజెపి పాచికలు









ఇన్ని విధాలుగా రాజ్యాంగ వ్యతిరేక, అప్రజాస్వామిక, మతతత్వ చర్యలకు పాల్పడుతున్న బిజెపికి, దానికి మద్దతిచ్చే పార్టీలకూ వ్యతిరేకంగా పోరాడాలని వామపక్షాలు చర్యలు ప్రారంభించాయి. తెలంగాణలోనూ ఒక లోక్‌సభ సీటులో పోటీ చేయాలనీ, మిగిలిన చోట్ల 'ఇండియా' వేదిక భాగస్వాములకు మద్దతివ్వాలని సిపిఎం రాష్ట్ర ప్లీనం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపిపై పోరాడాలని బి.వి.రాఘవులు సూచించారు. తమకు ఒక స్థానం కేటాయించాలని సిపిఐ నేత నారాయణ కోరారు. ఈ విధంగా తెలుగు రాష్ట్రాలలో బిజెపిని ఓడించే పోరాటం తీవ్రం చేయాలని ప్రయత్నాలు జరుగుతుంటే మరోవైపున మోడీ పాలనపై పోరాడవలసింది పోయి బిజెపికి వంత పాడటానికే సిద్ధమయ్యాయి ఎ.పిలో మూడు ప్రాంతీయ పార్టీలు. ముఖ్యమంత్రి జగన్, పార్లమెంటులో వారి సభ్యులు ఎప్పుడూ బిజెపికే మద్దతునిస్తూ వచ్చారు. తెలుగుదేశం కూడా ఇందుకు భిన్నం కాదు. దేశ వ్యాపితంగా ఎన్నికల వేడి పెరుగుతున్న కొద్దీ తెలుగు రాష్ట్రాల్లోనూ ఆ ప్రభావం పెరగడం కనిపిస్తున్నది. ఆ యా పాలక వర్గాల ప్రయోజనాలకు అనుకూలంగా మీడియా కావాలని ఇచ్చిన కథనాలు, హైప్‌లు వెనక్కుపోయి వాస్తవాలు, వారి వారి నిజరూపాలు వెల్లడవుతున్న దశ. 'ఇండియా' వేదిక చెల్లాచెదురైపోతుంటే మోడీ 400 స్థానాల వైపు దూసుకుపోతున్నట్టు ఏకపక్షంగా ప్రచారంలో పెట్టిన దృశ్యం ఇప్పుడిప్పుడే చెదిరిపోయి భిన్న శక్తుల సమీకరణాలు, సమిష్టి ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తున్నాయి. ఎ.పి లో సిద్ధం అంటున్న వైసిపి సభల ఆర్భాటం, బిజెపి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పరువు తగ్గించుకున్న టిడిపి, జనసేన ఒక జాబితా ప్రకటించినప్పటికీ ఈ అయోమయం మాత్రం మరింత పెరుగుతున్నదేగానీ తగ్గడం లేదని తేలిపోయింది. ఈ అవకాశవాద విన్యాసాలు, పదవీ కాంక్షల పల్టీలు, మేకపోతు గాంభీర్యాలు, గోడ దూకుళ్లు, రంగు మార్పిళ్ల మధ్య ప్రజల ప్రయోజనాలు, ప్రజాస్వామ్య లౌకిక విలువల పరిరక్షణ ఎలాగన్నదే ఎప్పుడూ కీలక ప్రశ్న. ఆ దిశలో లభిస్తున్న పరిణామాలు, సమాచారాలు ఎలా వున్నాయన్నది ఒకసారి తేరిపార చూడవలసి వుంటుంది.

### ఎ.పి లో చర్చలు, దేశంలోనూ మార్పులు

ఎపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల ఆహ్వానంపై ఉభయ కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు విడివిడిగా సమావేశమై సమిష్టిగానూ చర్చించి కలసి పని చేయాలని నిర్ణయించు కున్నాయి. అదే విధంగా ఎన్నికలలోనూ బిజెపికీ దాని అనుకూల పార్టీలకూ వ్యతిరేకంగా పోరాడాలని ప్రాథమికంగా అంగీకరించాయి. త్వరలోనే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఎ.పి కి వస్తుండటం ఈ క్రమంలో భాగమే. షర్మిల కాంగ్రెస్ ప్రవేశం నాటి నుంచి కేవలం అన్నాచెల్లెళ్ల తగాదాగా చూపించడమే టిడిపి అనుకూల మీడియాలో ప్రధానంగా జరిగింది. మరోవైపున వైసిపి అనుకూల మీడియా కూడా ఆమెను చంద్రబాబు పథకం మేరకు పని చేసే నేతగానే చిత్రించింది. అయితే కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె టిడిపితో కలసి వెళ్లడం కుదిరే పని కాదని అందరికీ తెలుసు. జాతీయ స్థాయిలో 'ఇండియా' వేదికలో పాలుపంచుకుంటూ బిజెపిపై పోరాటంలో ముఖ్య పాత్ర వహించవలసిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆ పని చేయడం సాధ్యం కాదనీ తెలుసు. నాటకీయమైన సంచలనాల కోసం మొదట్లో మీడియా అలాంటి అంశాలపై కేంద్రీకరించినా నెల గడిచే సరికి కాంగ్రెస్ నేతలు వామపక్షాలతో కలసి మతతత్వ నిరంకుశ రాజకీయాలపై పోరాటంలో కలసి వచ్చారు. 20వ తేదీన విజయవాడలో జరిగిన సదస్సులో మాజీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పాల్గొనడం, ఆ తర్వాత కమ్యూనిస్టు నాయకులు కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్లి చర్చలు జరిపి భవిష్యత్ ప్రణాళిక పంచుకోవడం సంభవించింది. ఈ విధంగా ఎ.పి లో రాజకీయ వాతావరణం ఏర్పడుతోంది. ఇదే సమయంలో దేశవ్యాపితంగానూ 'ఇండియా' భాగస్వాముల సీట్ల సర్దుబాట్లు ఒక కొలిక్కి వస్తుండడం గమనించదగ్గది. కావాలని 'ఇండియా' వేదిక పాత్రను తక్కువ చేసేందుకు చాలా ప్రయత్నాలే జరిగాయి. బీహార్‌లో అవకాశవాద యూ టర్న్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ 'ఇండియా' నుంచి వైదొలగడం పెద్ద పరిణామంగా ప్రచారమైంది. అదే సమయంలో జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌ను ఇ.డి అరెస్టు చేసి సంక్షోభం సృష్టించింది. ఆ ప్రభుత్వం కూలిపోతుందని బీహార్‌లోనూ ఎన్‌డిఎ పెరిగిపోతుందని అంచనా వేశారు. అయితే జరిగింది వేరు. బీహార్‌లో నితీశ్ ఒంటరిపాటై బిజెపి చక్రబంధంలో చిక్కుకుపోగా ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ నిలదొక్కుకున్నారు. 'ఇండియా' వేదిక బలంగా కొనసాగింది. ఇక జార?ండ్‌లో కొత్త ముఖ్యమంత్రి బలనిరూపణ చేసుకున్నారు. ఇవి బిజెపి ఆశించిన దానికి భిన్నం. బీహార్ పరిణామాల తర్వాత 'ఇండియా'కు ఊపు తగ్గిపోతుందనుకున్నారు. 'ఇండియా టుడే'లో రాజ్‌దీప్ సర్దేశారు, ఎన్‌డిటివిలో రాహుల్ కునాల్ వంటివారు అదే చిత్రణ ఇచ్చారు. కానీ ఆప్, కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ వంటివి వాస్తవాలు గ్రహించి సర్దుబాటు దిశలో అడుగులు వేశాయి. ఇప్పుడు చూస్తే ఢిల్లీలోని ఏడు లోక్‌సభ స్థానాలలోనూ ఆప్ 4, కాంగ్రెస్ 3 పోటీ చేయాలని అవగాహనకు వచ్చారు. ఆప్ బలం పెంచుకున్న గుజరాత్‌లోనూ ఇరు పార్టీలు కలసి వ్యవహరించాలని అంగీకారానికి వచ్చాయి. ఇక యు.పి లో ఎస్.పి, కాంగ్రెస్‌ల మధ్య చెడిపోయినట్టేనని ఊదరగొట్టిన కథనాలు వెనక్కు పోయి 17 స్థానాలు కాంగ్రెస్‌కు కేటాయిస్తూ అవగాహన కుదిరింది. రాహుల్ గాంధీ న్యాయ యాత్రకు కూడా అఖిలేశ్ యాదవ్ హాజరైనారు. అదే సమయంలో మధ్య ప్రదేశ్‌లో కాంగ్రెస్, ఎస్.పి కి ఒక సీటు కేటాయిస్తున్నది. ఇది మొన్నటి అసెంబ్లీ ఎన్నికల నాటి పరిస్థితికి పూర్తిభిన్నం. కాగా పోగా బెంగాల్‌లో మాత్రం మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్‌తోనూ కాంగ్రెస్‌కు అవగాహన పెరిగిందని చెబతున్నా మళ్లీ తామే మొత్తం 42 పోటీ చేస్తామని వారి నాయకుడు వివేక్ డేబ్రియన్ చెబుతున్నారు. సిపిఎం వరకూ తృణమూల్‌తో పొత్తు వద్దని పోరాటమే జరగాలని చెబుతున్నందున ఈ ప్రభావం పెద్ద లెక్కలోది కాదు. మరో పెద్ద రాష్ట్రమైన మహారాష్ట్ర లోనూ ఎన్ని చీలికలు తెచ్చినా 'ఇండియా' పార్టీలు సర్దుబాటు దిశలోనే వున్నాయి. హర్యానా, గోవాల లోనూ సర్దుబాట్లు జరగొచ్చు.

# యుద్ధాలతో ఆర్థిక వ్యవస్థలకు దెబ్బ

**పపంచ దేశాలకు కొత్త సవాళ్లు**

**అమెరికాపైనా ఒత్తిడి**

**నూతన సంస్కరణలు చేపట్టాలి**

**యుఎఇ సమావేశంలో డబ్ల్యుటిఒ డైరెక్టర్ జనరల్**

**అబుదాబి :**

యుద్ధాలు, అనిశ్చిత్తి, అస్థిరతలు ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) డైరెక్టర్ జనరల్ గొజి ఒకాంజో ఇవేలా అన్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లో డబ్ల్యుటిఒ నిర్వహిస్తున్న ద్వై వార్షిక సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలు ప్రపంచ జనాభాలో దాదాపు సగం మందికి కొత్త సవాళ్లను తీసుకురాగలవన్నారు. ప్రస్తుతం అమెరికా సహా ఇతర దేశాలు ఒత్తిడీలను ఎదుర్కొంటున్నాయన్నారు. అహారం, ఇంధనం, ఇతర నిత్యావసరాల అధిక ధరలు ప్రజల జేబునకు చిల్లులు పెడుతున్నాయని.. ఇవి భవిష్యత్తుకు ప్రమాదకరమని అన్నారు. ”పతిచోటా ప్రజలు భవిష్యత్తు గురించి ఆతృతగా ఉన్నారు. ఇది ఈ సంవత్సరం బ్యాలెట్ బాక్స్ వద్ద తేలనుంది.” అని పేర్కొన్నారు. నవంబర్ 5న అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. అదే విధంగా భారత్‌లోనూ సార్వత్రిక ఎన్నికలు రానున్నాయి. ఈ నేపథ్యంలోనే గొజి వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో సబ్సీడీల రద్దుపైన కూడా చర్చించారు. సినిమాలు, వీడియోగేమ్స్ తదితర డిజిటల్ మీడియాపైనా అధిక పన్నులను వేయకూడదని సూచించింది. పలు వ్యవసాయ రంగ సమస్యలపైనా చర్చించారని సమాచారం. కాగా.. ఇజ్రాయిల్, గాజా యుద్ధంపై గొజి ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. కానీ.. ఎర్ర సముద్రంలో నెలకొన్న ఆందోళనల వల్ల ద్రవ్యోల్బణం ఒత్తిడిలు నెలకొనవచ్చన్నారు. కరోనా



నుంచి బయటపడుతున్న వేళ 2022 మధ్య నాటికి ప్రపంచం చాలా కఠిన ఇబ్బందులను ఎదుర్కొంటుందని భావించామని.. కానీ ఉక్రెయిన్ యద్ధంతో మరింత కఠిన సమయంలో ఉన్నామని పేర్కొన్నారు.

# పెరిగిపోతున్న ఖర్చులు సరిపోని ఆదాయాలు

## అల్పాదాయ వర్గాల్లో ఆందోళన

## మధ్యతరగతి పొదుపుకు ఎసరు

**న్యూఢిల్లీ :**

బిజెపి ప్రభుత్వ హయంలో ప్రజల వ్యయాలు పెరగడంతో పాటుగా ఆదాయాలు అమాంతం తగ్గిపోయాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అనేక కుటుంబాలు ఆర్థిక ఒత్తిడిలోకి జారుకుంటున్నాయి. 1999-2000 నుంచి 2022-23 మధ్య కాలంలోని నెలవారి తలసరి వినియోగదారుల వ్యయాలు (ఎంపిఇసి) గణంకాలే ఇందుకు నిదర్శనం. 2012-13 నుంచి 2022-23 మధ్య కాలంలో క్రమంగా పెరిగిన ద్రవ్యోల్బణానికి తోడు వేతనాల్లో గొప్పగా పెరుగుదల లేకపోవడంతో ప్రజలు అధ్వాన్న పరిస్థితులను ఎదుర్కొంటున్నారని వైర్ ఓ కథనం ప్రచురించింది. ఇది గత దశాబ్దంలో జీవన నాణ్యతలో అధ్వాన్నమైన తలసరి ప్రమాణంగా ఉంది. 2000-2001 నుండి 2011-12 మధ్య కాలంలో ఎంపిఇసిలో చెప్పుకోదగ్గ పెరుగుదల కనిపించింది. ఇది కుటుంబాలలో ఖర్చు చేసే శక్తిలో వేగవంతమైన పెరుగుదలను సూచించింది. ఆ తర్వాత 2011-12 నుండి 2022-23 వరకు ఎంపిఇసి పెరుగుతూనే ఉన్నప్పటికీ.. ఈ కాలంలో ఆదాయాలు అదే వేగంతో పెరగలేదు. ముఖ్యంగా కరోనా తర్వాత గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఎంపిసిఇల్లో తీవ్ర వ్యత్యాసాలు ఉన్నాయి. ఆర్‌బిఐ వినియోగదారుల విశ్వాస సూచీ ప్రకారం.. ధరలు పెరగడం ద్వారా జనవరి 2023 నుండి జనవరి 2024 వరకు నిర్దిష్ట వ్యవధిలో వినియోగదారుల విశ్వాసంలో తగ్గుదల చోటు చేసుకుంది. గతేడాది జనవరిలో 86.5 శాతంగా ఉన్న వినియోగదారుల విశ్వాసం.. 2024 జనవరిలో 79.5 శాతానికి పడిపోయింది. ఇందుకు ద్రవ్యోల్బణ ఒత్తిల్లే ప్రధాన కారణం. పెరుగుతున్న ధరలు వినియోగదారుల కొనుగోలు శక్తిని హరిస్తాయి. ఇది మొత్తం ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తుంది. మందగించిన భారత ఆర్థిక వ్యవస్థలో అసమానత స్పష్టంగా కనిపిస్తోంది. ఇతర స్థూల ఆర్థిక వాస్తవాలతో వినియోగదారుల విశ్వాసం, అవగాహన డేటాను జాగ్రత్తగా విశ్లేషించినప్పుడు కె ఆకారాపు వృద్ధి నమూన మరింత స్పష్టంగా కనబడుతోంది. ప్రజల ఆదాయాలు తగ్గడం, వ్యయాలు పెరగడంతో నిరాశావాదం లేదా ఆర్థిక అనిశ్చితి చోటు చేసుకోవడాన్ని సూచిస్తుంది. ఆర్థిక అవకాశాలపై అపనమ్మకం విస్తృత ఆందోళనలకు కారణం కానుంది. ప్రజల వ్యయాలకు తగ్గట్లుగా ఆదాయాలు పెరగకపోవడం ఆందోళకర అంశం.



# స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజిన్ ఆవిష్కరణ

## రఘువంశీ మెషిన్ టూల్స్ వెల్లడి




**హైదరాబాద్ :**

ఏరోస్పేస్, రక్షణ రంగ ఉత్పత్తుల కంపెనీ రఘు వంశీ మెషిన్ టూల్స్ కొత్తగా 'ఇంద్రా ఆర్‌వి25:240ఎన్' పేరుతో పూర్తిగా స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజిన్‌ను ఆవిష్కరించినట్లు వెల్లడించింది. దీని డిజైన్, అభివృద్ధికి ఐఐటి హైదరాబాద్ మద్దతును ఇచ్చిందని పేర్కొంది. ఇది దేశీయ ఏరోస్పేస్ తయారీ, పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదం చేయనుందని.. కొత్త ఉద్యోగాలను సృష్టించనుందని తెలిపింది. ఆర్‌విఎంటి హైదరాబాద్ కేంద్రంలో ఇంజిన్ ప్రత్యక్ష పరీక్షను ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, రక్షణ శాఖ మంత్రి మాజీ సైంటిఫిక్ అడ్వైజర్, డిఆర్‌డిఒ మాజీ ఛైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి సమక్షంలో ఈ ప్రయోగం జరిగిందని తెలిపింది. అసెంబ్లీ, టెస్ట్ ల్యాబ్‌ను ఆయన ఈ సందర్భంగా ప్రారంభించారు.

# దాల్మియా సిమెంట్ బ్రాండ్ అంబాసీడర్‌గా రణవీర్ సింగ్

**హైదరాబాద్ :**

దాల్మియా సిమెంట్ తన నూతన బ్రాండ్ అంబాసీడర్‌గా బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్‌ను నియమించుకుంది. ఈ విషయాన్ని సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దాల్మియా డిప్యూటీ ఎండి ఆర్ సంజరు తెలిపారు. కొత్త కస్టమర్ సెంట్రిక్ మెసేజింగ్ గృహ నిర్మాణదారులు, కాంట్రాక్టర్లలో సరైన సిమెంట్‌ను ఎంచుకోవడం, సరైన మార్గంలో ఉపయోగించడం, ఉత్తమ నిర్మాణ పద్ధతులను అనుసరించడంలో అవగాహన కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అదే విధంగా తాము దాల్మియా సిమెంట్ రూఫ్ కాలమ్ ఫౌండేషన్ (ఆర్‌సిఎఫ్) ఎక్స్‌పర్ట్ కొత్త బ్రాండ్‌ను తీసుకొచ్చామన్నారు.



# వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం - సురక్షితంగా బయటపడ్డ ప్రయాణికులు



అక్షిత న్యూస్ రాయపర్తి

వాహనదారులు ప్రయాణాల సమయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలని పలుమార్లు వివిధ రకాలుగా అవగాహన కల్పిస్తున్నప్పటికిని నిత్యం ఏదో ఒక రోడ్డు ప్రమాదం జరగడం ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించడం చూస్తున్నాం. అటువంటి సంఘటన మంగళవారం రాయపర్తి మండల కేంద్రానికి సమీపంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై జరిగింది. ఖమ్మం నుండి వరంగల్ వైపుకు వెళుతున్నటువంటి కారు టైరు పంచేర్ కావడంతో అదుపుతప్పి మళ్ళీ ఖమ్మం వైపు కు తిరిగి రోడ్డు పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొనడంతో చెట్టు విరిగిపోయి కారు ముందు భాగం పూర్తిగా పగిలిపోయింది. ఈ సంఘటనలో అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు చిన్నచిన్న గాయాలతో ప్రాణాపాయం నుండి బయటపడ్డప్పటికిని ఈ ప్రమాదాన్ని చూసిన వారందరూ భయభ్రాంతులకు లోనయ్యారు.

# చంద్ర టెక్నో స్కూల్లో ఘనంగా 2వ వార్షికోత్సవం...





అక్షితన్యూస్ ఘట్కేసర్ మంగళవారం 27

చిన్నారుల ఆటపాటలతో ఎంతో ఆహ్లాదకరంగా శ్రీ చంద్ర టెక్నో స్కూల్లో ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా మంగళవారం నిర్వహించారు మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటి పరిదిలోని బొక్కొని గూడ లో శ్రీ చంద్ర టెక్నో స్కూల్ ఆవరణలో నిర్వహించిన వార్షికోత్సవం చైర్మన్ కట్ట చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు చేసిన జానపద నృత్యాలు, చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. భారీగా తరలివచ్చిన చిన్నారుల తల్లిదండ్రులు వాల్ల పిల్లలు వేసిన డ్యాన్స్ లు చూసి ఉబ్బి తబ్బుబ్బి పోయారు.ఇంత చక్కటి కార్యమాలు నిర్వహిస్తూ తమ పిల్లల ప్రతిభను బయటకు తీసి తల్లి తండ్రులందరికి ఆనందాన్ని నింపిన పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జడ్పీఎస్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

అక్షిత న్యూస్ రాయపర్తి

మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలోని జెడ్పిపిఎస్ఎస్ లో పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒకరోజు బాధ్యతలు నిర్వహించారు ఈ కార్యక్రమంలోప్రధాన ఉపధ్యాయినిగా రూత్విక, ఎంఈఓ గా స్ఫూర్తి, డీఈఓ గా సంతోష్ మరియు మిగతా విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా నటించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యకమాన్ని రాయపర్తి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి సందర్శించి పిల్లలని అభినందించారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా చేసిన పిల్లలను ఉపాధ్యాయులు సత్కరించి బహుమతి ప్రధానం చేశారు.



# జాతీయ సైన్స్ దినోత్సవం..!

## కస్తూరిబా హై స్కూల్ అదిలాబాద్ రాజమణి సైన్స్ అధ్యపకురాలు



అక్షిత బ్యూరో అదిలాబాద్:-

జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జరుపుకుంటాం. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28. దీంతో ఆ రోజునే నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించంది. భారత్ గడ్డపైనే చదువుకుని, తలమానికమ్మైన పరిశోధనలు జరిపి స్కైన్స్‌లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి రామన్% 2024: ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయస్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సర్ సీవీ రామన్ అగ్రగణ్యుడు. వైజ్ఞానిక ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగనం.. అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనత సాధించి సరికొత్త చరిత్రను లిఖించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ (%జష్ట్రవఎఅర్‌తీఎ చీశీఎవశ్రీ%) అందుకున్న మొట్టమొదటి, ఏకైక ఆసియా వాసిగానూ ఇప్పటికీ ఆ రికార్డు చెక్కుచెదరలేదు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేంటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి రామన్.రామన్ ముందు వరకూ స్కైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్య దేశాలకు చెందిన శాస్త్రవేత్తలకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా (%×అఎఖుఅ%) ఈ గడ్డపైనే చదువుకుని, తలమానికమ్మైన పరిశోధనలు జరిపి స్కైన్స్‌లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేసి.. భారత్‌కు నోబెల్ సాధించిపెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణలోనే గడిపిన దార్శనికుడు ఆయన.సీవీ రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతికశాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్.. 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా (%చీఖఅశీఖశ్రీ ూఎఱవఅఎవ ఖుఎ%) జరుపుకుంటున్నాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా ఆయన గౌరవార్ధం రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయసైన్స్ దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది.ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స దినోత్సవం జరుపుతుంటారు. ఈ ఏడాది 'ప్రపంచ సంక్షేమం కోసం ప్రపంచ సైన్స్' అనే థీమ్‌ను తీసుకున్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న భారత్ పాత్రను, అంతర్జాతీయ రంగంలో పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది సూచిస్తుంది. జనవరి 10న కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ థీమ్‌ను విడుదల చేశారు. భారతీయ శాస్త్రవేత్తల ఆవిష్కరణలు, పరిశోధనలు ప్రపంచం ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా కోసం ఈ అంశం ఎంపిక చేశారు.ఇక, 1888 నవంబరు 7న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో చంద్రశేఖర్ అయ్యర్, పార్వతి అమ్మాళ్ దంపతులకు రామన్ జన్మించారు. విశాఖపట్నంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసిన రామన్ చిన్ననాటి నుంచే విజ్ఞాన శాస్త్ర విషయాలపై అమితాసక్తిని ప్రదర్శించేవారు. తండ్రి కూడా భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కావడంతో దానిపై మరింత కుతూహలం పెంచుకున్నారు. తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ 12 ఏళ్లకే మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఫిజిక్స్‌లో బంగారు పతకాన్ని సాధించారు. ఆ తర్వాత మద్రాస్ యూనివర్సిటీ నుంచి భౌతిక శాస్త్రంలో యూజీ, మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఆ సబ్జెక్టులోనూ గోల్డ్ మెడల్ సాధించిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు.పద్దెనిమిదేళ్ల వయసులో కాంతికి సంబంధించిన ధర్మాలపై రామన్ రాసిన పరిశోధనా వ్యాసాలు లండన్ నుంచి వెలువడే ఫిలసాఫికల్ మేగజైన్‌లో ప్రచురితమయ్యాయి. పరిశోధనల పట్ల అయనకున్న అభిరుచిని గమనించిన అధ్యాపకులు ఇంగ్లాండు వెళ్లాలని సలహా ఇచ్చారు. అయితే ప్రభుత్వం నిర్వహించిన వైద్య పరీక్షలో ఇంగ్లాండు వాతావరణానికి ఆయన ఆరోగ్యం సరిపడదని తేల్చడంతో ప్రయాణాన్ని విరమించుకున్నారు. ఆ తర్వాత ఫైనాన్స్ విభాగంలో ఉద్యోగిగా చేరిన సీవీ రామన్ 1907లో బాధ్యతల రీత్యా కలకత్తాకు బదిలీ అయ్యారు.అక్కడ ఇండియన్ సైన్స్ అసోసియేషన్‌కు రోజూ వెళ్లి పరిశోధనలు చేసేవారు. రామన్ ఆసక్తిని గమనించిన కలకత్తా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ అశుతోష్ ముఖర్జీ.. నాటి బ్రిటీష్ ప్రభుత్వానికి లేఖ రాశారు. రామన్ పరిశోధనలను పూర్తి కాలానికి వినియోగించుకుంటే బాగుంటుందని ఆ లేఖలో సూచించారు. అయితే బ్రిటీష్ ప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. దీంతో ఉద్యోగానికి రాజీనామా చేసిన రామన్ పరిశోధనలపై పూర్తిస్థాయి సమయాన్ని వెచ్చించారు.ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణులై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఒకసారి కలకత్తాలో వీధుల్లో తిరుగుతుండగా బౌబజారు స్ట్రీట్ దగ్గర ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ అనే బోర్డు చూశారు. ఆ సంస్థ కార్యదర్శి డాక్టర్ అమృతలాల్ సర్కార్‌ను కలిసి పరిశోధన చేయడానికి అనుమతిని పొందారు.రామన్ తల్లి పార్వతి అమ్మాళ్ వీణను అద్భుతంగా వాయించేవారు. అందుకే రామన్ తొలి పరిశోధనలు వయోలిన్, వీణ, మృదంగం లాంటి సంగీత వాయిద్య పరికరాలపై సాగింది. విజ్ఞాన పరిశోధనలపై తృష్ణతో ఉద్యోగానికి రాజీనామా చేసి కలకత్తా యూనివర్సిటీలో ఫిజిక్స్ ప్రొఫెసరుగా చేరారు. తాను అధ్యయనం చేసిన సంగీత పరికరాల శబ్ద రహస్యంపై 1921లో లండన్‌లో ఉపన్యాసాలు ఇచ్చారు. శ్రోతల్లోని ఓ వ్యక్తి ఇలాంటి అంశాలతో రాయల్ సొసైటీ సభ్యుడవుదామని భావిస్తున్నావా అంటూహేళన చేశాడు.దీంతో రామన్‌కు పరిశోధనలపై మరింత పట్టుదల పెరిగింది. శబ్దశాస్త్రం నుంచి తన పరిశోధనలను కాంతివైపు మళ్లించారు. ఇంగ్లాండు నుంచి తిరిగొస్తూ ఓడలో ప్రయాణిస్తున్నప్పుడు ఆకాశం, సముద్రం నీరు రెండూ నీలిరంగులో ఉండటాన్ని ఏంతో ఆసక్తితో గమనించాడు. అప్పటిదాకా అనుకుంటున్నట్లు సముద్రపు నీలం రంగుకు కారణం ఆకాశపు నీలిరంగు ప్రతిబింబంగా ఏర్పడటం కాదని.... సముద్రపు నీటి గుండా కాంతి ప్రవహించేటప్పుడు కాంతి పరిక్షేపణం చెందడమే కారణమని ఊహించాడు.కలకత్తా చేరుకోగానే తన ప్రాకల్పనలను నిరూపించడానికి ద్రవాలు, వాయువులు, పారదర్శక ఘనపదార్థాల కాంతి పరిక్షేపణం గురించి పరిశోధనలు చేశారు. ఈ పరిశోధనలో యువశాస్త్రవేత్తలైన కె.ఆర్.రామనాథన్, కె.యస్ .కృష్ణన్ ఆయనకు అండగా నిలిచారు. 1927 ఏడాదికి భౌతికశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతి పొందిన కాంప్టన్ ఎక్స్ కిరణాలు పరిశోధన నిజమైనపుడు, కాంతి విషయంలోనూ అది నిజం కావాలంటూ ఆలోచనలో పడ్డాడు.ఆ ఆలోచనే రామన్ ఎఫెక్ట్‌కు దారితీసింది. అధునాతనమైన పరికరాలు లేకపోయినా తన ఆలోచనకు ప్రయోగ రూపంలో జవాబు లభిస్తుందని నమ్మకంగా ఉన్న రామన్ అనుకున్నట్లుగానే 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారు. పారదర్శకంగా ఉన్న ఘన, ద్రవ, వాయు పదార్థాల గుండా కాంతి ప్రసరించినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుందని రామన్ ఎఫెక్ట్ ద్వారా నిరూపించారు. ఈ దృగ్విషయాన్ని 1928 మార్చి 16న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో వెల్లడించారు.నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1929లో నైట్ హుడ్ బిరుదుతో రామన్ ను సత్కరించింది. రామన్ ఎఫెక్ట్ అసామాన్యమైందని కేవలం రూ.200 కూడా విలువలేని పరికరాలతో దృగ్విషయ నిరూపణ జరగడం అద్భుతమైందని ప్రపంచ శాస్త్రజ్ఞులందరూ కొనియాడారు. ఈ పరిశోధనను గుర్తించిన రాయల్ స్వీడిష్ అకాడమీ భౌతికశాస్త్రానికి 1930లో నోబెల్ బహుమతి ప్రధానం చేసింది. సైన్స్‌కు రామన్ చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం ఆయనకు 1954లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించింది. చివరి వరకు భారతదేశంలో సైన్స్ అభివృద్ధికి పాటుపడ్డ సీవీ రామన్ 1970 నవంబర్ 21న కన్నుమూశారు.భారతరత్న (%దీష్ట్రుతీఫ్ ఞఫ్ఖు%) అందుకున్న సమయంలో రామన్ చేసిన ప్రసంగం నేటి యువతకు ఎంతో ప్రేరణగా నిలుస్తుంది. 'విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగశాలల పరికరాలతో వికసించదు.. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞానశాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి' అంటూ రామన్ చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.ఉదయాకాశం వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి.. అందుకే'విజ్ఞానం అత్యుత్తమ్మైన సృజనాత్మక కళారూపం' అని రామన్ ఎప్పుడూ చెబుతుండేవారు. రామన్ పరిశోధనలు సైన్స్‌లో ఒక కొత్త విభాగం. రామన్ స్పెక్ట్రోస్కోపీ ఆవిర్భావానికి, శాస్త్రరంగంలోను, పారిశ్రామిక రంగంలోను కొత్తపుంతలకు దారితీసింది.రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎపెక్ట్ సిద్ధాంతం.. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని.. దానివల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్ధాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింపజేశారు.1927లో భౌతిక శాస్త్రంలో కాంప్టన్ నోబెల్ బహుమతి పొందినప్పుడు రామన్‌లో సరికొత్త ఆశలను రేకెత్తించాయి. కాంప్టన్ ఫలితం ఎక్సరేస్ విషయంలో నిజమ్మైనప్పుడు కాంతి విషయంలో నిజం కావాలి కదా అనే ఆలోచనలో పడ్డారు. ఆ ఆలోచనే రామన్ ఎఫెక్టుకు దారితీసింది. అధునాతనమ్మైన పరికరాల్లేకపోయినా రామన్ తన ఆలోచనకు ప్రయోగ రూపంలో జవాబు లభిస్తుందని నమ్మకంతోనే అడుగులు వేశారు. సూర్యుని నుంచి వెలువడే తెలుపు రంగు కాంతి వాయువులోని అణువులపై పడి, వాటి ప్రయాణ దిశను మార్చుకుంటాయని తన పరిశోధనల ద్వారా రుజువు చేశారు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 ఫిబ్రవరి 28న రామన్ తొలిసారిగా ప్రకటించారు.పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు పదార్థాల గుండా కాంతిని ప్రసరించేటప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుంది.. ఈ విషయాన్ని 1928 మార్చి 16న బెంగుళూరులో శాస్త్రవేత్తలో సదస్సులో నిరూపించారు. అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్టును ఆవిష్కరించారు. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో నైట్ హుడ్ (%ఖఅఅస్త్రష్ట్రష్ట్రశీశీస%)బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్ట్ అసామాన్యమ్మైందని, అందులో రూ.200 కూడా ఖర్చుచేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్‌ను అభినందించారు.అత్యంత ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్‌ను 1924లో ఇంగ్లండ్ రాయల్ సొసైటీ సభ్యత్వం.. 1928లో సర్ బిరుదు దక్కింది. ప్రతిష్ఠాత్మకమ్మైన ఫ్రాంక్లిన్ మెడల్ 1947లో లభించింది. సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొని ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాలలో ముంచాడు. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్థ్యంతో ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ స్కైన్స్ దినోత్సవంగా జరుపుకొంటున్నాం. 1987 ఫిబ్రవరి నుంచి ఏటా జాతీయ స్కైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారకంగా జరుపుతోంది.

# కార్యకర్తల చెమటతోనే అధికారం

## వారి త్యాగం ఎప్పటికీ మరిచిపోను
## కెసిఆర్ మనిషా..మానవ రూపంలో ఉన్న మృగమా..
## ఇన్ని మంచి పనులు చేస్తుంటే కనీసం అభినందించరా..
## దమ్ముంటే ఒక్క సీటు గెలిచి చూపించండి..
## విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తే బిఆర్ఎస్ నాయకులకు కడుపు మండుతుంది..
## అక్రమ కేసులు పెట్టినా కొట్లాడి కుర్చిలో కూర్చున్నాం..
## కేడీ, మోదీ అల్లం బెల్లం లాగా అలయ్ బలయ్ చేసుకున్నారు..
## చేవెళ్ల సభలో సీఎం రేవంత్ హాట్ కామెంట్స్

చేవెళ్ల,అక్షిత ప్రతినిధి :

కార్యకర్తల చెమటతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యకర్తల త్యాగం ఎప్పటికీ మరిచిపోనని చెప్పారు. సెప్టెంబర్ 17వ తేదీన ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీకు ఇచ్చిన మాటను నెరవేరుస్తామని అన్నారు. మంగళవారం నాడు చేవెళ్ల 'జన జాతర సభ' నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.... సంవత్సరంలో నిరుద్యోగ యువకులకు 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని తెలిపారు. నిరుద్యోగులు ఉద్యోగం ఇస్తే తాము ప్రమాణ స్వీకారం చేశామని వివరించారు. విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తే బీఆర్ఎస్ నాయకులకు కడుపు మండుతోందా? అని ప్రశ్నిం చారు. కేసీఆర్ మనిషా? మానవ రూపంలో ఉన్న మృగానివా? అని మండిపడ్డారు. మార్చి 2వ తేదీన మరికొన్ని ఉద్యోగాలు ప్రకటిస్తామని అన్నారు. త్వరలోనే మెగా డీఎస్సీ ప్రకటిస్తామన్నారు. ఇన్ని మంచి పనులు చేస్తుంటే కనీసం అభినందించారా..? అని అడిగారు. ప్రభుత్వం కూలిపోతుందనే నేతలను వేపచెట్టుకు కట్టేసి లాగులో తొండలు వదలండి అని హెచ్చరించారు. దమ్ముంటే ఒక్క సీటు గెలిచి చూపెట్టాలని అన్నారు. అల్లటప్పా గాళ్ల లాగా అయ్య పేరు చెప్పుకొని కుర్చీలో కూర్చోలేదని ధ్వజమెత్తారు. అక్రమ కేసులు పెట్టినా కొట్లాడి కుర్చీలో కూర్చున్నామని చెప్పారు. తనను కార్యకర్తలు భుజాలపై మోసినంత కాలం తనను, తన కూర్చీని ఎవరు తాకలేరని మందలించారు.



# మలి సంధ్యలో 'హ్యాపీ సీనియర్స్'

కుటుంబం, పిల్లల చదువులు, ఉద్యోగాలు, పెళ్ళిళ్ళు, మనవరాళ్లు, మనవళ్లతో మూడొంతుల జీవితం అనుభవించేసిన పెద్దలను ప్రేమగా పలకరించే వారే ఈ రోజుల్లో కరువవుతున్నారు. ముఖ్యంగా



జీవితభాగస్వామిని కోల్పోయిన వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. జీవితకాలం తోడుగా నిలిచిన ఆ సాహచార్యం లేక ఎంతోమంది మానసికంగా కృంగిపోతారు. తీవ్ర ఒత్తిడితో సతమతమవుతుంటారు. ఒక పక్క అనారోగ్య సమస్యలు, మరోపక్క భాగస్వామి లేని లోటు వారిని తీవ్రంగా బాధిస్తుంది. అయితే అలా ఉండాల్సిన అవసరం లేదంటున్నారు 'హ్యాపీ సీనియర్స్' నిర్వాహకులు మాధవ్ దామ్లే. పూనెకి చెందిన మాధవ్ 2010లో వృద్ధుల కోసం ఓ ఆశ్రమం ప్రారంభించారు. కాలక్రమేణా అది వృద్ధుల సహజీవన కేంద్రంగా మారిపోయింది. ఈ విషయం వినడానికే చాలామంది ఇష్టపడరు. యువతీయువకులు సహజీవనం చేస్తుంటే చాటుగానైనా విమర్శలు చేస్తారు గానీ, అదే వృద్ధాప్యంలో ఆ పని చేస్తే.. మొహం మీదే అవమానిస్తారు. కానీ మాధవ్ ఈ పెద్దవాళ్లకి ఆ పరిస్థితులు రానివ్వరు. సమాజంలో వారు గౌరవంగా జీవించే సదుపాయాలు కల్పిస్తారు. పెద్దవాళ్ల సాహచర్యంలో ఉన్న ప్రేమను ఉన్నతంగా చూపిస్తారు.

అనిల్ యార్డి, అశ్వారీ కులకర్ణి 60 ఏళ్లు దాటిన వారు. భాగస్వాములను కోల్పోయి, మాధవ్ స్థాపించిన వృద్ధాశ్రమంలో చేరారు. అక్కడే ఒకరికొకరు ఇష్టపడ్డారు. పెళ్లి చేసుకున్నారు. 2015లో జరిగిన వీరి పెళ్లి అప్పట్లో పెద్ద సంచలనం. దీనికంతటికీ కారణం మాధవ్. ఆధునిక పోకడకి అద్దం పట్టిన సంఘటనగా ఈ విషయంపై మీడియా కోడై కూసింది. సర్వీస్ ఇంజినీర్‌గా గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న మాధవ్‌కి సామాజిక సేవ ఇష్టమైన వ్యాపకం.



అందులో భాగంగానే ప్రతి రోజూ అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు వెళ్లేవారు. 'నేను ఎన్నో వృద్ధాశ్రమాలకు వెళ్లాను. వాళ్లకి కావాల్సిన ఆహారం, దుప్పట్లు, బట్టలు, వస్తువులు వంటివి ఇచ్చేవాళ్లం. వాటిని అందించేటప్పుడు వాళ్ల ముఖాలు సంతోషంతో వెలిగిపోయేవి. అయితే అదంతా ఆ ఒక్క క్షణమే. ఆ తరువాత ఏదో వెలితి వాళ్లల్లో కనిపించేది.అదేంటో నాకు అర్థమయ్యేది కాదు. వాళ్లు సంతోషంగా ఉండేందుకు ఏదైనా చెయ్యాలని అప్పుడే నిర్ణయించుకున్నాను' అని సంస్థ ఆవిర్భావ రోజులని మాధవ్ గుర్తు చేసుకున్నారు. అనుకోవడమే తరువాయి, తాతముత్తాతల కాలం నుంచి వస్తున్న శతాబ్దం చరిత్ర ఉన్న ఇంటిని వృద్ధాశ్రమంగా మార్చేశారు. వృద్ధాశ్రమం ప్రారంభించిన తొలి రోజుల్లో మా బంధువుల్లో ఒకాయన, కొడుకుతో గొడవపడి, నిద్రమాత్రలు మింగేశాడు. ఆస్పత్రిలో చేర్పించామని చెప్పినా కొడుకు రాలేదు. చాలా రోజులు ఆయన కోలుకోలేదు. మేమే అన్నీ దగ్గరుండి చూసుకున్నాం. ఆ సంఘటనే నన్ను 'హ్యాపీ సీనియర్స్'కు ప్రేరేపించింది. సాహచర్యం వల్ల వృద్ధుల్లో నెలకొన్న అనేక రుగ్మతలను పారద్రోలవచ్చని నిర్ణయించుకున్నాను. అయితే అదంత తేలికైన విషయం కాదు. సాహచర్యం గురించి నేను ప్రస్తావించిన ప్రతిసారీ చాలా మంది విముఖత చూపించారు. మాట్లాడగా, మాట్లాడగా ఒప్పుకున్నారు. తగిన భాగస్వామిని వెతికి పెట్టడం నాదే బాధ్యతని వాళ్లకి చెప్పాను. ఏడాది తరువాత ఓ ఇద్దరు వృద్ధులు కొత్త జీవితాన్ని ప్రారంభించారు. అలా మొదలైన ఈ ప్రయాణంలో ఇప్పటి వరకు 75 జంటలు కొత్త జీవితాన్ని మొదలుపెట్టారు.'మళ్లీ పెళ్లి సమస్యకు పరిష్కారం కాదు. కానీ సాహచర్యం వాళ్లని ఆనందంగా ఉంచుతుంది. అందుకే నేను ముందుగా వాళ్లని ఒకరినొకరు అర్థం చేసుకొమ్మని చెబుతాను. ఇష్టాయిష్టాలు తెలుసుకోమంటాను. అన్నీ నచ్చిన తరువాతనే వివాహానికి సిద్ధమవ్వమని చెబుతాను. అంతేకాదు, ఈ వివాహానికి పిల్లల అనుమతి తప్పక ఉండాలని షరతు పెడతాను. అలాగే పురుష భాగస్వామి కచ్చితంగా తన భాగస్వామి బ్యాంకు ఖాతాలో కొంత మొత్తం జమచేయాలని చెబుతాను. ఇద్దరికీ బ్యాంకు ఖాతాలుండాలని నియమం పెడతాను. అందులో ఫిక్సెడ్ డిపాజిట్ కింద కొంత మొత్తం జమచేయాలని చెబుతాను' అని హ్యాపీ సీనియర్స్ నియమ నిబంధనలను ఆయన వివరించారు. ప్రస్తుతం ఈ సంస్థ పూణెలోనే కాక, నాగపూర్, ముంబయి వంటి ప్రాంతాల్లో కూడా తన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.



# విద్యాప్రాంగణంలో అద్భుత ప్రయోగం !

రాజమండ్రి లారెల్ హై గ్లోబల్ స్కూల్ ఫౌండేషన్ డే సందర్భంగా ఓ అద్భుత ప్రదర్శన ఆవిష్కారం అయింది. తల్లిదండ్రులు, స్కూలు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మొత్తం 900 మంది ఒకే వేదిక మీద 150 నిమిషాల నిడివి గల 'లిబారక్ పూర్ సే లాల్ ఖిలాలి' అనే రంగస్థల ప్రదర్శన ఇచ్చారు. సాంకేతిక పరంగా ఖర్చుకు వెనకాడకుండా విశాల మైదానంలో ఆరుబయలు రంగస్థలం మీద దాదాపు 2000 మంది ప్రేక్షకుల సమక్షంలో చిరకాలం గుర్తుండిపోయే వేడుకగా 'ఫెస్టివ్ థియేటర్' పద్ధతిలో నిర్వహించారు. కిండర్ గార్డెన్ పసిపిల్లల నుంచి పెద్ద వయస్కుల వరకు స్వాతంత్ర సమరయోధులు, జాతీయస్థాయి నాయకులు, బ్రిటీష్ పాలకులతో, పాటు తెలుగు నేలకు చెందిన ఆరుగురు స్వాతంత్ర్య ఉద్యమ నాయకులకు సముచిత స్థానం కల్పించారు. ఇందులో ప్రసిద్ధమైన దేశభక్తి గీతాలు, జానపద గీతాలతో పాటు ప్రజాదరణ పొందిన హిందీ, పంజాబీ గీతాలు, అందుకు తగ్గ నృత్యాలు ప్రేక్షకులను కళ్ళు తిప్పుకోనివ్వలేదు. 600 ఏళ్ల నాటి చారిత్రక ఘట్టాలతో తొలినాటి అజ్ఞాత స్వాతంత్ర్య పిపాస కలిగిన వ్యక్తులను ఆహార్య ఆంగిక అభినయాలతో ఆవిష్కరించి మంత్రముగ్ధులను చేశారు. ఒక దృశ్యానికి మరో దృశ్యానికి అనుసంధానం చేస్తూ ఉపాధ్యాయులు కథను నడిపించారు. ఎలాంటి అంతరాయం, ఆలస్యం లేకుండా ఎంతో క్రమశిక్షణతో ప్రదర్శన సాగింది. అన్ని వయసుల విద్యార్థులు రిహార్సల్స్ ద్వారా వచ్చిన క్రమశిక్షణతో అప్రమత్తంగా ఉంటూ, తమ తమ స్థానాలకు రావడం, అక్కడి నుంచి నిష్క్రమించడం అలవోకగా జరిగిపోయాయి. ఉత్తేజాన్ని, ఉద్వేగాన్ని కలిగించే ఘట్టాల్లో ప్రతి ఒక్కరూ లీనమై మహౌజ్వల ఘట్టాలను కళ్ళ ముందు నిలబెట్టారు.

సూరత్‌లో సుగంధ ద్రవ్యాల గోదాముకు మహారాజు నుంచి అనుమతి పొంది, అందుకు బదులుగా సైనిక శిక్షణ, ఆయుధాల ఆశ చూపుతూ ఈస్టిండియా కంపెనీ కాళ్లూనుకొంది. ఆ పరంపర గురించి చెబుతూ, విక్టోరియా మహారాణి ఆధిపత్యంలో బ్రిటిష్ సామ్రాజ్యానికి బానిస వలస రాజ్యంగా ఇండియా మారడంబీ రాబర్ట్ క్లైవ్ నుంచి వైస్రాయ్ పాలన మీదుగా మౌంట్ బాటెన్, రాడ్ క్లిఫ్ వరకుబీ జహంగీర్ అక్బర్ పాదుషాల పాలన మీదుగా బహదూర్ షా జఫర్ వరకుబీ మంగళ్ పాండే, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి, ఉయ్యాలవాడ, ఉద్ధం సింగ్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్‌ల వరకుబీ తిలక్, లాల్ బాల్ పాల్, వివేకానంద, అరవింద్ ఘోష్ మొదలైన వారిని ఆయా సందర్భాల్లో వేదిక మీద చూపిస్తూ, రంగస్థలాన్ని అపూర్వ చారిత్రిక క్షేత్రంగా మార్చారు. ప్రథమ సిపాయి పితూరి, జలియన్ వాలాబాగ్, దండి సత్యాగ్రహం, క్విట్ ఇండియా, సైమన్ గో బ్యాక్, కాకోరి, సహాయ నిరాకరణ ఉద్యమ ఘట్టాలను కళ్లకు కట్టించారు. జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావం, ముస్లిం లీగ్, పూనా ఒప్పందం, రౌలెట్ చట్టం, బెంగాల్ విభజన, రాజ్యాంగ పరిషత్ సభ ఏర్పాటు, 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి జాతీయ పతాక ఆవిష్కరణ, ఆపై నెహ్రూ చేసిన ప్రసంగం, విభజన అల్లర్లు, గాంధీ ఆమరణ నిరాహార దీక్ష వరకు ఘట్టాలను ప్రదర్శించారు. ఆఖరును భవిష్యత్ భారతంపై యువతీ యువకుల్లో కర్తవ్య పాలన దిశగా కార్యోన్ముఖులను చేశారు. రాబోయే రెండు దశాబ్దాల్లో భారత్‌ను అగ్రగామి దేశంగా నిలబెట్టడంలో పునరంకితం కావడానికి ప్రతిజ్ఞ బూనడంతో ఈ ప్రదర్శన ముగిసింది.ఈ ప్రదర్శనకు దర్శకుడు వాల్టర్ పీటర్. రంగస్థలం ద్వారా సామాజిక మార్పు తీసుకురావాలనేది ఆయన ఫెస్టివ్ డ్రామా ఆంతర్యం. గత 30 సంవత్సరాలుగా రంగస్థలానికే అంకితమై పని చేస్తున్నారు. ఇప్పటివరకు 2 లక్షల మంది పిల్లలతో, 30 వేల మంది విద్యార్థులతో, 50 వేల మంది తల్లిదండ్రులతో, 400 స్వచ్ఛంద సంస్థలతో రెండు వేల పాఠశాలల్లో ఐదు వేల శిక్షణా శిబిరాలను నిర్వహించారు. బాలికా విద్య, జాతి సమైక్యత, బాలల సంరక్షణ, సాంఘిక దురాచారాల ప్రతిఘటన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలతో ప్రదర్శనలు ఇచ్చారు. పిల్లలుగా నటన నేర్చుకుంటూ తమ గురించి తెలుసుకోవటం, 'యువత కోసం రంగస్థలం', థియేటర్ అప్రిసియేషన్ నేర్పటం, రంగస్థల అవసరాలు– అవకాశాలు మొదలైన వాటిని ప్రత్యక్షంగానూ, ఆన్లైన్ కోర్సుల ద్వారా నేర్పిస్తూ, జాతీయ అంతర్జాతీయ సమావేశాలు చర్చాగోష్ఠుల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు వాల్టర్ పీటర్. యూనిసెఫ్ సహకారంతో కోవిడ్– 19 సందర్భంలో 400 మందికి అవగాహన పెంపొందించే కార్యక్రమాలతో వారిని సమాచార వితరణ కార్యక్రమాల్లో భాగస్వాములను చేశారు. పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులు, గోష్ఠులు, కార్యశాలల్లో నిర్విరామంగా పాల్గొంటున్నారు. లిమ్కా భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి, వివిధ రాష్ట్రాల, జాతీయ అకాడమీల గుర్తింపు గౌరవం సన్మానాలు పొందారు. ఒక క్రిస్టియన్ కుటుంబం నుంచి, పాత ఢిల్లీ మురికివాడ నుంచి అహ్మదాబాద్ వరకు ఆయన ప్రస్థానం సాగింది. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా 1989లో ప్రారంభించిన 'థియేటర్ ఫర్ ఎడ్యుకేషన్' విభాగంలో విద్యార్థిగా శిక్షణ పొందారు. కొన్నాళ్లు అక్కడే ఉపాధ్యాయుడిగా పనిచేసి బయటకు వచ్చారు. కాశ్మీర్ నుంచి కేరళ వరకు నాలుగు వేలకు పైగా శిక్షణా శిబిరాలు, ఫెస్టివ్ థియేటర్లు నిర్వహించారు. ఎస్సీఈఆర్టీ, ఎన్సిఈఆర్టీ పాఠ్యాంశాల్లో భాగంగా ఆర్ట్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ పద్ధతిలో విద్యా శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. 'లా పో లా' అంటే భౌతిక భాగస్వామ్యంతో పాటు ఎమోషనల్ పార్టిసిపేషన్‌ని ఇది ప్రోత్సహిస్తుంది. సమ వయస్కులైన పిల్లలు, యువత ఇంటరాక్షన్, ఇంటిగ్రేషన్‌తో అన్ని రకాల కళారూపాలను వినియోగిం చుకుంటూ, సమాజంలో మార్పు తీసుకురావడమే 'లా పో లా' ఆశయం. ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి నటించడం వల్ల ఇద్దరి మధ్యలో అంతకుముందు లేని దగ్గరతనం, తెలుసుకోవడం, నేర్చుకోవడం సాధ్యమవుతాయి. థియేటర్‌ని క్లాస్ రూమ్‌గా, క్లాస్ రూమ్‌ని థియేటర్‌గా మార్చి నేర్చుకోవడం, ఒకే పాఠశాలలోని వేర్వేరు విద్యార్థులతో కలిసిపోవడం ఇందులోని ప్రత్యేకత.వాల్టర్ పీటర్‌ని ఆహ్వానించి, సర్వం సమకూర్చి, విద్యార్థి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో మూడు వారాలపాటు మమేకమయ్యే అవకాశం ఇచ్చి, ఇంత ప్రదర్శన జరపటం లారెల్ హై గ్లోబల్ డైరెక్టర్లు సుంకర రవికుమార్, మల్లికార్జున రావు, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ సీఈవో, ఐఐటిఎన్ గురునాథరావు తదితరుల గొప్ప తనం. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను మరింత చేరువ చేసిన ఈ థియేటర్ ఫెస్టివల్ ఓ గొప్ప ప్రయోగం. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా జరిగిన ఈ కార్యక్రమం తెలుగు రంగస్థల భవిష్యత్తును ప్రభావితం చేయగలదని అనిపిస్తోంది.



# ఉద్యోగం చేస్తున్న అమ్మల కోసం

ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డ ఎందరో మహిళలు అమ్మ అయిన తరువాత అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. రెండు వైపులా సమన్వయం చేసుకోలేక ఉద్యోగాలను వదిలి పెట్టేవారు కూడా ఉంటారు. ఎంతో కష్టపడి, ఇష్టపడి సాధించుకున్న కొలువైనా సరే, పిల్లల కోసం తృణప్రాయంగా తిరస్కరిస్తారు చాలామంది. రంగం ఏదైనా మహిళా ఉద్యోగులందరివీ ఇవే బాధలు. ఆఫీసు పనులు, బిడ్డల బాధ్యత వారిని కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. పనిలో ఎంత తీరిక లేకుండా గడుపుతున్నా, వారి ధ్యాస అంతా ఇంటి దగ్గర వదిలివచ్చిన పిల్లలపైనే ఉంటుంది. ఈ సమస్యకి పరిష్కారం ఏంటి? ఆ ఉద్యోగినులు ప్రశాంతంగా పనిచేసుకునే మార్గం ఏంటి? బీహార్ ఔరంగాబాద్ జిల్లా ఐపిఎస్ అధికారి స్వప్న జి మేశ్రామ్ ఈ సమస్యకి పరిష్కారం చూపారు. ఏంటా పరిష్కారం? తెలుసుకుందాం.లతకి గతేడాదే బాబు పుట్టాడు. ఆమె ఔరంగాబాద్ పరిధిలో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తోంది. ప్రసూతి సెలవులు ముగించుకుని డ్యూటీకీ హాజరయ్యే సమయం దగ్గర పడుతున్న కొద్దీ లత గుండెల్లో రాళ్లు పరుగెడుతున్నాయి. డ్యూటీకి వెళితే బిడ్డను ఎవరు చూసుకుంటారు? ఇదే ఆమె దిగులు. ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న భర్త కూడా తన వల్ల కాదంటూ చేతులెత్తేశాడు. ఇక బిడ్డను చూసుకోవాల్సింది లతే. కాని ఎలా? ఇరుగుపొరుగు ఇళ్ల దగ్గర ఎంతకాలం ఉంచగలదు! బంధువుల్లో కూడా బిడ్డను చూసుకునే వారు లేరు. డ్యూటీ తేదీ దగ్గర పడుతున్నకొద్దీ ఈ ఆలోచనలతో ఆమెకి పిచ్చెక్కిపోతోంది. ఈ బాధ లత ఒక్కదానిదే కాదు. ఎంతోమంది మహిళా ఉద్యోగులది.ఈ సమస్యకి ఐపిఎస్ స్వప్న ఓ చక్కని పరిష్కారం కనుగొన్నారు. రెండు నెలల క్రితమే ఆమె ఓ డే–కేర్ కేంద్రాన్ని (క్రెచ్) ప్రారంభించారు. అందులో మహిళా కానిస్టేబుళ్ల పిల్లలను సంరక్షించే బాధ్యతలను కొంతమంది ఉద్యోగులకు అప్పగించారు. 'ఒక్కోసారి మా కానిస్టేబుళ్లు చాలా దూరంలో విధులు నిర్వర్తిస్తూ ఉంటారు. ఆ సమయంలో ఇంటి దగ్గర పిల్లల గురించి బెంగ పడుతుంటారు. నేను ఎన్నో సార్లు వాళ్లు ఆందోళనగా ఉండడం చూశాను. అందుకే ఈ డే–కేర్‌ని ప్రారంభించాం. 'పల్నా ఘర్' పేరుతో దీన్ని నిర్వహిస్తున్నాం. కానిస్టేబుళు విధుల నుండి ఇంటికి వెళ్లేటప్పుడు వాళ్ల పిల్లలను తీసుకెళ్లేలా ఏర్పాట్లు చేశాం' అని క్రెచ్ కార్యకలాపాల గురించి స్వప్న చెబుతున్నారు.క్రెచ్‌ల ఏర్పాటుపై అక్కడి మహిళా కానిస్టేబుళ్లు ఎంతో ఆనందపడుతున్నారు. 'ఒక్కోసారి మేము అదనపు గంటలు పనిచేయాల్సి వస్తుంది. ఆ సమయంలో పిల్లల గురించి చాలా గాబరా పడతాం. కానీ 'పల్నా ఘర్' ఏర్పాటు చేశాక ఆ దిగులు పోయింది. ఇక్కడ మా పిల్లలు సురక్షితంగా ఉంటారు' అని కానిస్టేబుల్ కుందన్ కుమారి చెబుతోంది. 'ఈ జిల్లాలో నియమితులైన మహిళా కానిస్టేబుళ్లకు ఇది గొప్ప అవకాశం' అంటోంది రవింత కుమారి. ఈ క్రెచ్‌లోకి ఏడాది వయసు నుండి ఐదేళ్ల లోపు పిల్లల వరకు అనుమతి ఇస్తున్నారు. పాలు, ఆహారంతో పాటు అభ్యాస సామర్థ్యాలు ఉన్న పిల్లలకు విద్యా బోధన వంటి సదుపాయాలన్నీ ఉచితంగా అందిస్తున్నారు. పిల్లల సంరక్షణా బాధ్యతలను కొంతమంది మహిళా కానిస్టేబుళ్లకి అప్పగించారు. 24 గంటలూ వైద్యులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశారు. అనారోగ్యంగా ఉన్న పిల్లల కోసం ప్రత్యేక కౌంటర్లు, సిసిటీవీ నిరంతర పర్యవేక్షణలో ఈ క్రెచ్‌లు పనిచేస్తున్నాయి. ప్రతి రెండు రోజులకొకసారి సీనియర్ అధికారులు క్రెచ్‌లను సందర్శిస్తున్నారు.ఉద్యోగుల సంరక్షణ కోసం ముఖ్యంగా మహిళా ఉద్యోగుల కోసం సోషలిస్టు దేశాలు ఎన్నో ఏళ్ల నుంచి ఈవిధమైన కార్యాచరణ అమలు చేస్తున్నాయి. మనదేశంలో కేరళ మినహా ఈ తరహా వసతులు ఏ రాష్ట్రంలోనూ లేవు. ఈ నేపథ్యంలో ఐపిఎస్ స్వప్న తీసుకున్న ఈ నిర్ణయం హర్షించతగ్గది. ఈ వసతులు భవిష్యత్తులో మరిన్ని రంగాల్లో అమలు కావాలని ఆశిద్దాం.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# మహాభారతం నుంచి మొదలు..

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'కల్కి 2898 ఏడీ' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మే 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ గ్లింప్స్‌తో పాటు ఇటీవల విడుదల చేసిన 'జస్ట్ ది వార్మ్ అప్' వీడియోకు అద్భుతమైన స్పందన లభించింది.తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర దర్శకుడు నాగ్‌అశ్విన్ సినిమా టైటిల్‌తో పాటు కథాంశంలోని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఈ సినిమా కథ మహాభారత కాలంలో మొదలై 2898 కాలంలో ముగుస్తుందని చెప్పారు. గతంలో ప్రారంభమై భవిష్యత్తులో ముగుస్తుంది కాబట్టి ఈ టైటిల్ పెట్టామని తెలిపారు.ఆయన మాట్లాడుతూ '6000 సంవత్సరాల కాల వ్యవధిలో జరిగే కథ ఇది. భూత, భవిష్యత్ కాలాలను ఆవిష్కరిస్తూ ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాం. ప్రతి సన్నివేశంలో భారతీయత ఉట్టిపడుతుంది. హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'బ్లేడ్ రన్నర్'తో ఈ సినిమాకు ఎలాంటి పోలికలు ఉండవు. ఈ సినిమా ఛాయలు ఏమాత్రం కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాం' అని చెప్పారు. ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పడుకోన్ వంటి అగ్ర తారలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.






# వాళ్లు నాలో రామలక్ష్మిని చూడలేకపోయారు



సమంత తెలుగుతెరకు పరిచయమై నిన్నటికి సరిగ్గా పద్నాలుగేళ్లు. 14ఏళ్ల క్రితం అదే రోజున 'ఏ మాయ చేశావే' విడుదలైంది. అందులో సమంతను చూసి యువతరం హృదయాలు బరువెక్కాయి. అయితే.. తను తెలుగు సినిమాను ఏలుతుందని మాత్రం అప్పుడు ఎవరూ ఊహించలేదు. తొలి సినిమాలో క్లాస్‌గా కనిపించిన సామ్.. కాలక్రమేణ మాస్ హీరోయిన్‌గా వెండితెరపై మెరుపులు మెరిపించింది. ముఖ్యంగా 'రంగస్థలం'లో తాను నటించిన రామలక్ష్మి పాత్ర అయితే.. నెక్ట్స్ లెవల్. కెరీర్ 14ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తాను నటించిన పాత్రల గురించి అభిమానులతో ముచ్చటించారు సామ్. రామలక్ష్మి పాత్ర గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. 'ఆ పాత్రకు నన్ను అనుకోగానే సుకుమార్ టీమ్‌లోనే చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారట.

# రిపోర్టర్ లక్ష్మిగా అలరిస్తా

'హీరోయిన్ కావాలనేది నా చిన్ననాటి కల. సినిమాలంటే పిచ్చి. అందుకే ఎంతో కష్టపడి సినిమాల్లోకి వచ్చాను. నా కల నిజమైనందుకు దేవుడికి థాంక్స్ చెప్పుకుంటున్నాను' అంటున్నది ఢిల్లీభామ రాశి సింగ్. ఆమె కథానాయికగా నటించిన చిత్రం 'భూతద్దం భాస్కర్ నారాయణ'. శివ కందుకూరి కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి పురుషోత్తం రాజ్ దర్శకుడు. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మాతలు. మార్చి 1న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా రాశి విలేకరులతో ముచ్చటించింది. 'మాది రాయపూర్. ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకున్నాను. ఏడాది కాలంపాటు ఎయిర్ హెూస్టెస్‌గా చేశాను. సంతోశ్‌శోభన్ 'ప్రేమ్‌కుమార్' ఓటీటీ ఫిల్మ్‌తో హీరోయిన్ అయ్యాను. ఆహాలో 'పాపం పసివాడు' చేశాను. వాటిల్లో నా నటన నచ్చే కథానాయికగా తీసుకున్నారు దర్శకుడు శివ కందుకూరి' అని తెలిపారు రాశి. ఇంకా చెబుతూ ' ఇందులో నా పాత్ర పేరు లక్ష్మి, గాళ్ నెక్ట్స్ డోర్ లాంటి పాత్ర. ప్రెస్ రిపోర్టర్‌గా కనిపిస్తాను. కథలో నా పాత్ర చాలా బలంగా ఉంటుంది.





మాళవిక మోహనన్ అందాల మెరుపులు

# చట్టసభల్లో బీసీల వాటా సాధన కోసం మహా పాదయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్ చట్టసభల్లో బీసీల వాటా సాధన కోసం తలపెట్టిన మహా పాదయాత్ర కార్యక్రమం కరపత్రాలను తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ మేమెంతో మాకు అంత నినాదంతో చట్టసభల్లో బిసి వాటా, కులగణన ఆధారంగా రిజర్వేషన్ల సాధనకై రాష్ట్ర నాయకత్వం మార్చి 1న మీర్ గానిపల్లి గ్రామం నుండి కిలాషపూర్ కోట వరకు చేపడుతున్న మహా పాదయాత్ర కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న పాదయాత్ర ద్వారా 60 శాతం ఉన్న బీసీ జనాభాకు 15% రిజర్వేషన్లే కల్పించడాన్ని ఎండగడుతూ బీసీల హక్కుల సాధన ధ్యేయంగా ప్రజలను చైతన్యవంతులు చేస్తూ ముందుకు సాగే



మానరేందర్ అన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రనాయకులు సరికొండ రిషికేశ్వరరాజు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న గౌడ్ రజక సంఘం రాష్ట్ర నాయకులు నల్లగంతులు నాగభూషణం బీసీ రాష్ట్ర నాయకులు జయరాజు, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు కుమ్మరికుంట సుధాకర్, యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి చేగుండి మురళి యాదవ్, పూసల సంఘం జిల్లా అధ్యక్షులు పొదల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు రమణ తెలంగాణ బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రామరాజు యాదవ్ మండల అధ్యక్షులు నరేష్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించారు ... ప్రేమ్ కుమార్




కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

చంద్ర శేఖర్ ఆజాద్ వర్ధంతి పురస్కరించుకుని ఐదవ ఫేజ్ జనసేన పార్టీ ఆఫీస్ లో జరిగిన చంద్ర శేఖర్ ఆజాద్ వర్ధంతి కి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భారతదేశ యువతకు ఆదర్శంమహానీయుడు, విప్లవవీరుడు ఉద్యమ కారుల్లో గొప్పవాడు, నా చావు నా చేతుల్లో ఉంది శత్రువుల చేతుల్లో లేదని తనకు తాను దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు ఆజాదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్లు కొల్లా శంకర్ ,వేముల మహేష్ , డివిజన్ ప్రెసిడెంట్లు కలిగినీడి ప్రసాద్ , సాలాది శంకర్ , జెమిని సునీల్ , వెంకటేశ్వరరావు , మారుతి ,శేఖర్,మధుసూదన్ రెడ్డి , సుబ్బు ,నామన బుల్లి రాజు, శ్రీనివాసరావు, పసుపులేటి ప్రసాద్ , బందారు వెంకటేష్ మరియు వీర మహిళలు,లక్ష్మీ ,శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...చైర్మన్ భార్గవ్



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ మునిసిపల్ 2024–25ఆర్థిక సంవత్సరానికి అంచనా ఆదాయం 72.52కోట్ల రూపాయలు, అంచనా వ్యయం 72.52కోట్ల రూపాయలతో కౌన్సిల్ సమావేశం ఆమోదించిందని మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమీషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. మంగళవారం మునిసిపల్ సమావేశ హాల్లో జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో రానున్న ఆర్థిక సంవత్సరానికి నేటికి నగదు నిల్వ 793.35లక్షలతో బడ్జెట్ రూపొందించామని తెలిపారు. నాన్ ప్లాన్, నాన్ గ్రాంట్స్, ఇతర గ్రాంట్లు రూ.32.35కోట్లు రాగలవన్నా ఆశాభావం వ్యక్తం చేశారు. ఆస్తిపన్ను, స్థాంప్ డ్యూటీతో రూ9.33కోట్లు, పన్నేతర వనరుల ద్వారా రూ1.95కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్, రుణాల రూ.33లక్షలు రాగలవని ఆయన తెలిపారు. అదే అంచనా వ్యయంలో ఔట్ సొర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది వేతనాలకు రూ.9.62కోట్లు, గ్రీన్ బడ్జెట్ వ్యయం రూ1.98కోట్లు, ప్రజా సౌకర్యాలు కల్పనకై పనులు చేపట్టెందుకు 15వఆర్థిక సంఘం నిధులు రూ.5కోట్లు రాగలవని, పట్టణ ప్రగతి మాచింగ్ గ్రాంట్ రూ5కోట్లు, అమృత్ సిటీస్ కింద రూ4కోట్లు రాగలవని తెలిపారు. సంవత్సరంలో చేపట్టబోయే పనుల గురించి వివరించారు. కౌన్సిల్ సమావేశంలో మునిసిపల్ ఎండియూసుఫ్, మునిసిపల్ ఇంజనీర్ వినోద్, ఏఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ కళ్యాణి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలున్నారు.

## వజ్ర టీవీఎస్ ను ప్రారంభించిన డీప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా మధిరలో నూతనంగా ఏర్పాటు చేసిన వజ్రా టీవీఎస్ షోరూమ్ ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఖమ్మం పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మల్లు నందిని విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మండల ఎంపీపీ మెండెం లలిత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మధిర మండల



ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి పట్టణ కౌన్సిలర్ కోన దనికుమార్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు నిడమానూరు వంశీ కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు షేక్ బాజీ పారుపల్లి విజయ్ కుమార్ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్ యన్నం కోటేశ్వరావు టీవీ రెడ్డి కోటా డేవిడ్ గొల్ల మండల శ్రీనివాస్ అదిములం శ్రీనివాస్ బోలెద్దు రాజేంద్ర పగిదిపల్లి డేవిడ్ రావిరాల సత్యనారాయణ మైలవరపు చక్రి ఎస్ నాగేశ్వరరావు బెనర్జీ వజ్ర టీవీఎస్ మేనేజర్ పుట్ట ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం...

**500 కే గ్యాస్ గృహ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును ప్రారంభించిన సీఎం...**

**జనగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...**

జనగామ, అక్షిత ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జనగామ నియోజకవర్గంలోని ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు పథకాలను మంచి లంచలుగా అందిస్తుందని అందులో భాగంగానే మంగళవారం రోజున సచివాలయంలో రెండు పథకాలను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు లాంఛనంగా ప్రారంభించారని జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాప్ రెడ్డి అన్నారు. రాష్ట్ర సచివాలయం లో రూ. 500 లకే గ్యాసు సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్తు గ్యారంటీలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం





భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని దశా దిశా నిర్దేశం చేసిన కాంగ్రెస్ అగ్ర నాయకత్వం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎన్నికల ప్రచార సభలో గ్యారంటీలు ప్రకటించిన సోనియా గాంధీ ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే గారికి ధన్యవాదాలు...

## ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం...!

కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల బాల్రెడ్డి...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగా ప్రతి ఇంట గ్యాస్ భారం తగ్గనుందని, ప్రతి ఇంటికి ఉచితంగా 200 యూనిట్లు కరెంటు సీఎం రేవంత్ రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల బాల్



రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం, ఆరోగ్య శ్రీ పథకం అమలు చేసిందన్నారు.. మరో రెండు పథకాలు అమలు చేసిన ఘనతవ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. మహిళలకు ఉచితంగా ప్రయాణం కల్పించి వారి గుండెల్లో సంతోషాన్ని నింపిన రేవంత్ రెడ్డి నేడు వారి ఇంటిలో వెలుగులు నింపే పథకాలు, 500 కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు బిల్లు లాంచింగ్, ప్రారంభించారు. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్ర బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి పేదవాడి పై భారాన్ని వేసాయి అన్నారు. ఇది ప్రజా పాలన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి ప్రజల బాగోగులు తెలుసు కొని ప్రజల ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రజా పథకాలు అమలు చేస్తున్న ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు...

## దళిత బంధును కొనసాగించి దళితులకు అండగా నిలవాలి

**దళిత సంక్షేమ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గబ్బెట బాబు**

అక్షిత న్యూస్ రాయపర్తి

తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని కొనసాగించి పేదరికంలో ఉన్న దళితులకు అండగా నిలవాలని దళిత సంక్షేమ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గబ్బెట బాబు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు బంధు, కళ్యాణలక్ష్మి లాంటి పథకాలు కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బందు పథకాన్ని కొనసాగించకపోవడం శోచనీయమని, ఇది దళితుల పట్ల చిన్న చూపుతో వ్యవహరించడం అని అన్నారు. కడు పేదరికంలో ఉన్న దళితులకు దళిత బంధు పథకంతోనే లబ్ది



చేకూరుతుందన్నారు. తమ హక్కు ప్రకారం కేటాయించాల్సిన నిధులు కేటాయించినా పథకం అమలు చేసే అవకాశం ఏర్పాడుతు ందని. తమ న్యాయమైన కోరికను ప్రభుత్వం నెరవేరుస్తుందనే నమ్మకంతో దళిత సమాజం ఉందని. దళిత బంధు పథకాన్ని కొనసాగించాలని కోరుతూ త్వరలో ఇందిరా పార్క్ వద్ద సభను నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి రాష్టంలో దళిత నాయకులందరిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తమ న్యాయమైన హక్కును సాధించుకునేందుకు దళితులంతా ఐక్యంగా పోరాడాలని ఆయన కోరారు.

## ఇంటింటా గృహజ్యోతి వెలుగులు, ప్రతి ఇంటా ప్రగతి కాంతులు

**మహాలక్ష్మితో మహిళలకు ఆర్థిక శక్తి, ప్రజా పాలనతో తిరుగులేని నారీ శక్తి**

**నేడు ప్రజా పాలనలో పండుగ రోజు**

**మాట ఇచ్చాం చేసి చూపిస్తున్నాం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి**

అక్షిత న్యూస్ రాయపర్తి

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మరో రెండు గ్యారంటీలైన సబ్సిడీ గ్యాస్ సిలిండర్ , ఉచిత విద్యుత్ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించగా మంత్రులు సహచర ఎమ్మెల్యే లతో కలిసి ప్రారంభ వేడుకలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలో భాగంగా



మరో రెండు పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, మహాలక్ష్మి ఐదు వందల రూపాయలకు సబ్సిడీ వంట గ్యాస్, గృహజ్యోతి ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా పేద కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని అన్నారు. మాట ఇచ్చాం చేసి చూపిస్తున్నామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.

## జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరాలి

–ఇళ్ల స్థలాల సమస్యపై సీఎంతో చర్చిస్తా ..ప్రొఫెసర్ కోదండరాం

హైదరాబాద్, అక్షిత బ్యూరో :




జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరాలని, ఇళ్ళు ప్రతీ ఒక్కరి అవసరమని తెలంగాణ జన సమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, చాలాకాలంగా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చే అంశంపై గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో కొంత సానుకూలంగా ఉందని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని, ముఖ్యంగా చిరకాల వాంఛ అయిన ప్రత్యేక తెలంగాణ సాధనలో కూడా జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. గత ప్రభుత్వం ఒకటి రెండు చోట్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, తిరిగి తీసుకున్న సంఘటనలు ఉన్నాయని, అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సమస్య సానుకూలంగా పరిష్కారం జరిగే విధంగా త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే అంశంపై తనవంతు కృషి చేస్తానని అన్నారు. హైదరాబాద్ జిల్లా సహకార శాఖ అధికారి(డీసీఓ) డి.రమాదేవి మాట్లాడుతూ, తమ శాఖ తరఫున జర్నలిస్టులకు సంబంధించిన సమస్యల పరిష్కారం విషయంలో సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. 2008 లో స్థాపించిన ఈ సొసైటీకి చాలా సీనియారిటీ ఉందని, సొసైటీలోని సభ్యులందరూ బాధ్యతగా ఉండాలని, సొసైటీ బైలా ప్రకారం నడుచుకోవాలని సూచించారు. సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 2008 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పడిన ఈ సొసైటీలో దాదాపు 970 మంది జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత పదేళ్లుగా ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వకుండా జాప్యం చేసిందని ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా ఎదిరి చూస్తున్న గ్రేటర్ జర్నలిస్టులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ళస్థలాలిచ్చి న్యాయం చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి నగర అధ్యక్షుడు నర్సయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, కోశాధికారి పిల్లి రాంచందర్, కార్యవర్గ సభ్యులు యర్రమిల్లి రామారావు, భాస్కర్ రెడ్డి, వీరేశం, సీనియర్ జర్నలిస్టులు పులిపలుపుల ఆనందం, షోయబుల్లాఖాన్, బీఆర్ కే మూర్తి,తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు అంశాలపై చర్చించి ప్రవేశ పెట్టిన పలు తీర్మానాలను సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## పెన్షన్ పెంపు హామీని వెంటనే నెరవేర్చాలి



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 28 ఫిబ్రవరి 2024 పేజీలు : 8


# ఈ నిరీక్షణ... ఇంకెంత కాలం



2లో

- 20 ఏళ్లుగా కొనసాగుతున్న పిలాయిపల్లి, బునాదిగాని, ధర్మారెడ్డి కాల్వల పనులు
- కాంగ్రెస్ ప్రభుత్వంపైనే రైతుల ఆశలు
- ఇప్పటికే చేపట్టిన పనుల కాంట్రాక్ట్ రద్దు

ఈ నిరీక్షణ...ఇంకెంత కాలం. 20 ఏళ్లుగా నిరీక్షణ. అదిగో ఇదిగో అంటూ కాలయాపన. ఎడారిని తలపించే భూములకు సాగు నీరందుతుం దన్న రైతుల ఆశలు అడియాశలయ్యాయి. ప్రభు త్వాలు... పాలకులు మారుతు న్నప్పటికి ఈ కాల్వల పునరుద్ధరణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.



## సీసీ రోడ్డు పను లను పర్యవేక్షించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

వార్త 8లో



## సంక్షేమ సంఘాలు అభివృద్ధిపై దృష్టి సారించాలి...

వార్త 8లో



సూర్యాపేట జిల్లా కేంద్రంలో రేపు జరగబోయే ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ సందర్భంగా పరీక్షా కేంద్రాలలో హాల్ టికెట్ నెంబర్లు పరిశీలిస్తున్న డి ఐ ఓ కృష్ణయ్య

# ఇంటర్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు



వార్త 8లో



## మాదిగ, మాదిగ ఉపకులాలకు సముచితమైన స్థానం కల్పించి ఆదుకోవాలి

వార్త 8లో

# ఈ నిరీక్షణ...ఇంకెంత కాలం

## 20 ఏళ్లుగా కొనసాగుతున్న పిలాయిపల్లి, బునాదిగాని, ధర్మారెడ్డి కాల్వల పనులు

## కాంగ్రెస్ ప్రభుత్వంపైనే రైతుల ఆశలు

## ఇప్పటికే చేపట్టిన పనుల కాంట్రాక్ట్ రద్దు

●ముత్యాల రమేష్

**నల్గొండ, అక్షిత బ్యూరో :**

ఈ నిరీక్షణ...ఇంకెంత కాలం. 20 ఏళ్లుగా నిరీక్షణ. అదిగో ఇదిగో అంటూ కాలయాపన. ఎడారిని తలపించే భూములకు సాగు నీరందుతుం దన్న రైతుల ఆశలు అడియాశలయ్యాయి. ప్రభు త్వాలు... పాలకులు మారుతున్నప్పటికి ఈ కాల్వల పునరుద్ధరణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. వర్షా కాలంలో మూసీలోకి ప్రవహించే ఎగువ వరద నీటిని వినియోగించుకునేందుకు కాల్వల నిర్మాణా నికి గత ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి. బునాదిగాని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వల పునరుద్ధరణ పనులు మూడడుగులు ముందుకు ఆరడుగులు వెనక్కి చందంగా మారాయి. 20ఏళ్లుగా ఈ పనులు సాగుతుండగా, సాగునీటి కోసం రైతులు నిరీక్షిస్తున్నారు. కాల్వల పునరుద్ధరణలో భాగంగా పనులు చేపట్టేందుకు ఇప్పటివరకు ముగ్గురు కాంట్రాక్టర్లు మారారు. మట్టి పనులే తప్ప, ఇప్పటివరకు పూర్తిస్థాయిలో సిమెంట్‌తో కల్వర్టులు నిర్మించిన పాపాన పోలేదు. ఈ కాల్వల పనులు ప్రభుత్వం 61శాతం మేర పూర్తయ్యాయని ప్రకటించింది. కాంట్రాక్టర్లు మట్టి పనులు చేసి చేతులు దులుపుకున్నారు. కల్వర్టులు, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ఆధునికీకరణ పనులతోపాటు 40శాతం మేర భూసేకరణ చేపట్టాల్సి ఉంది. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా కాల్వల పునరుద్ధరణ పనులు పూర్తయ్యేనా? అని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ మూడు కాల్వల పునరుద్ధరణకు మొత్తం రూ.384.43 కోట్లతో పూర్తి చేసేందుకు అవకాశం ఉందని, వీటిలో బునాదిగాని కాల్వ రూ.159.03 కోట్లు, ధర్మారెడ్డి కాల్వ రూ.129.80కోట్లు, పిలాయిపల్లి కాల్వ రూ.95.60కోట్లు అసవరమవుతాయని అధికారులకు అంచనాలు వున్నాయి. అసంపూర్తిగా ఉన్న ఈ పనులు పూర్తిచేస్తే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని రైతులు విన్నవించారు. ముఖ్యమంత్రి, మంత్రి స్పందించినప్పటికీ, ఏ మేరకు నిధులు మంజూరు చేస్తారోనని రైతులు ఎదురుచూస్తున్నారు.

### చేపట్టిన పనులను రద్దు చేసిన గత ప్రభుత్వం

మూసీ పరివాహక ప్రాంతంలో చేపట్టిన సాగునీటి కాల్వల పునరుద్ధరణ పనులను గత ప్రభుత్వం రద్దు చేసింది. యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాల్లో చేపట్టిన పిలాయిపల్లి, బునాదిగాని, ధర్మారెడ్డి కాల్వల పునరుద్ధరణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో, కాంట్రాక్టును రద్దుచేస్తూ ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కాల్వల పునరుద్ధరణ పనులు నత్తనడకన కొనసాగుతుండటంతో కాంట్రాక్టర్‌కు ఇరిగేషన్ శాఖ షోకాజ్ నోటీసులు జారీచేసింది. ప్రభుత్వం చెల్లించే ధర తమకు గిట్టుబాటు కాదని కాంట్రాక్టర్ వెల్లడించడంతో, స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ సమీక్షించి... ముందస్తుగా కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్ణయం తీసుకుంది. ఈ మూడు కాల్వల పునరుద్ధరణకు అసంపూర్తిగా ఉన్న పనులుపై వేర్వేరుగా మరోసారి అంచనాలు రూపొందించాలని గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తాజా పరిస్థితులపై సంబం ధిత జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్‌శాఖ అధికారులు సమీక్షించుకుని, రీటెండర్ వేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అయితే ఎన్నికలు రావడంతో ఈ కాల్వల పునరుద్ధరణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.



### 20 ఏళ్లుగా కొనసాగుతున్న పునరుద్ధరణ పనులు

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురియగానే యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ పరవళ్లు తొక్కుతుంది. ఈ వరద నీటిని సాగునీటి కోసం వినియోగించుకోవాలనే ఉద్దేశంతో పిల్లాయిపల్లి, బునాదిగాని, ధర్మారెడ్డి కాల్వలను నిర్మించాలని 2003లో అప్పటి ప్రభుత్వం పనులు ప్రారంభించింది. ఈ కాల్వల ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్‌పోచంపల్లి, వలిగొండ, భువనగిరి, రామన్నపేట, చౌటుప్పల్, నల్లగొండ జిల్లాలోని చిట్యాల, నకిరేకల్, మండలాలకు సాగునీరు అందుతుంది. పునరుద్ధరణ పనులు సంపూర్ణమైతే రెండు జిల్లాల్లో 98కిలోమీటర్ల వరకు సాగునీరు అందే అవకాశం ఉంది. అప్పటి ప్రభుత్వం మొట్టమొదటిసారి ఈ కాల్వల నిర్మాణానికి రూ.40లక్షలు కేటాయించింది. ఈ నిధులతో రైతులు భూములు నష్టపోకుండా భూముల వెంట కట్టలు కట్టి చెరువుల్లోకి నీరు మళ్లించారు. అయితే నీరు అధిక మొత్తంలో రావడంతో కాల్వల పరిధిని పెంచాలని ప్రతిపాదనలు సిద్ధంచేసి, మరో రూ.7లక్షలు మంజూరు చేసింది. అయితే వీటిలో ధర్మారెడ్డి కాల్వల నిర్మాణం పూర్తిచేశారు. కాల్వలు ఐదు మీటర్లు ఉండటంతో పాటు అనుసంధానంగా కల్వర్టులు నిర్మించకపోవడంతో నీరు చెరువుల్లోకి కాకుండా కత్వనుంచి నేరుగా వాగుల్లోకి వెళ్తోంది. దీంతో తెలంగాణ ఏర్పడిన తర్వాత 2017లో ధర్మారెడ్డి, బునాదిగానీ, పిలాయిపల్లి కాల్వల నిర్మాణంకోసం ప్రభుత్వం రూ.284.85 కోట్లు మంజూరు చేసింది. అప్పటివరకు 20వేల ఎకరాల ఆయకట్టు నుంచి 60వేల వరకు పెంచేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ నిధుల్లో ధర్మారెడ్డి కాల్వకు రూ.65కోట్ల మేరకు కేటాయిం చింది. బునాదిగాని కాల్వకు రూ.100కోట్లు, పిలాయిపల్లి కాల్వకు రూ.119.58కోట్లు కేటాయించింది. భూసేకరణతోపాటు కాల్వల పునరుద్ధరణ, కల్వర్టుల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించింది. 20ఏళ్లుగా ఈ కాల్వల పనులు ముందుకు సాగడంలేదు. గత ఆరేళ్లుగా నామమాత్రంగా పనులు చేపడుతున్నారే తప్ప.. పూర్తిస్థాయిలో పనులు చేపట్టడంలేదని రైతులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు కాంట్రాక్టర్లు మారినప్పటికీ, కాల్వ పనులు 60శాతం కూడా పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కాల్వలు పునరుద్ధరిస్తే 60వేల ఎకరాలకు సాగునీరు

పిల్లాయిపల్లి, బునాదిగాని, ధర్మారెడ్డి కాల్వల పునరుద్ధరణతో యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాల్లోని ఏడు మండలాల్లో 60వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. గత ప్రభుత్వాలు అంచ నాల ప్రకారం 50 క్యూసెక్కుల నీరు రైతుల పొలా ల్లోకి వెళ్లేది. అయితే 2016లో ప్రభుత్వం కాల్వల పునరుద్ధరణతో 200 క్యూసెక్కులు అందించాలన్న లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించింది. ధర్మారెడ్డి కాల్వను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తే వలిగొండ, భూదాన్‌పోచంపల్లి, రామన్నపేట, చిట్యాల, నకిరేకల్ మండలాల్లోని 49 చెరువులు, కుంటలు నిండుతాయి. ఈ నీటితో మూడు మండలాల్లో 17,500 ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉంది. ఈ కాల్వ పొడవు మొత్తం 51 కిలోమీటర్లకు 102 కల్వర్టులు నిర్మించాలి. పిలాయిపల్లి కాల్వ ద్వారా భూదాన్‌పోచంపల్లి, చౌటుప్పల్, రామన్నపేట, చిట్యాల మండలాల్లో 18 డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌తో 46 చెరువులు నిండనున్నాయి. ఈ కాల్వ ద్వారా 22,500 ఎకరాలకు సాగునీరు అందనుంది. బునాదిగాని కాల్వ 98 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఈ కాల్వ పునరుద్ధరిస్తే ఏడు మండలాల్లోని 93 చెరువులు నిండనున్నాయి. మొత్తం 20వేలకు పైగా ఎకరాల్లో సాగునీరు అందనుంది.

# నార్ల కుంట కబ్జాకు ఏసరు. పట్టపగలే జెసిబి తో కుంట ఎఫ్ టి ఎల్ లో పూడ్చివేతలు...

## మొద్దు నిద్రలో ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు..

## జెసిబి తో పూడ్చవేతలు చేపట్టిన అటువైపు చూడని రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు...

## కబ్జాదారులతో ములక్కాత్ అయినట్టేనా..?





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

గండి మైసమ్మ మండల పరిధిలో అంతరించిపోతున్న కుంటలు రోజు రోజుకు కబ్జాదారుల చేతుల్లో కుంటల ఆనవాలు లేకుండా కనుమరుగైపోతున్నాయి. ఇరిగేషన్ అధికారుల మొద్దు నిద్రతో కుంటలో చెరువులు బలైపోతున్నా యి. రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు మాత్రం చేతులు కాలాక ఆకులు పట్టునట్టుగా. సామెతగా అధికారుల పనితీరు ఉందని పలువురు విమర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర లో ప్రభుత్వం చేపడుతున్న. పర్యావరణ. పరిరక్షణకు పకడ్బందీగా. భూ సవరణలో రాష్ట్ర. ప్రభుత్వం నీటి వనరులకు పరిరక్షించుకోవాలని పలు సభలు సందర్భాలలో విన్నాం కానీ. దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో. నార్లకుంట. సర్వేనెంబర్ 196. ఈ నార్లకుంట విస్తీర్ణ. 14 ఎకరాల. 39 గుంటల ఎఫ్టిఎల్లో ఏకంగా పట్టపగలే జెసిపి తో పెద్ద పెద్ద గ్రానైట్ మట్టి కుప్పలతో పూడ్చివేతలు చేపడుతున్న . వైపు చూడని అధికారులు ముడుపులతో ములక్కాత్ అయినట్టేనా..? చర్యలు చేపట్టకపోవడం. పలు అనుమానాలకు తావిస్తుందని వినికిడి. కుంటలను చెరువులను రక్షించవలసిన బాధ్యత ఇరిగేషన్ అధికారులు. చేతులు కలక ఆకులు పట్టుకున్నట్టుగా హడావుడి చేయడం ఇరిగేషన్ అధికారులు తర్వాత మర్చిపోవడం కబ్జాదారులపై చర్యలు తీసుకోకపోవడం జరుగుతుందని పలువురు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా నార్లకుంటను కబ్జా కోరల నుండి కాపాడాలని బౌరంపేట్ ప్రజలు కోరుతున్నారు...



# రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం..

## జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**





మంగళవారం రోజున రోజు చేవెళ్ల ఫర్హా కాలేజ్ మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ లలో భాగంగా మరో రెండు ఉచిత పథకాలు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ పథకాలను తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ.ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభం చేయన్నున శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన చేవెళ్ల సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో తరలిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..చేవెళ్ల గడ్డ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం .రేవంత్ రెడ్డి చేతులమీదుగా రెండు పథకాలను ప్రారంబించడం మనకు గర్వకారణమ న్నారు.రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు,ఆర్టీసీలో ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ రూ.10 లక్షల వైద్యసేవలు వంటి పథకాలు పేదల జీవితాల్లో ఆర్థిక వేసులుబాటును కల్పిస్తా మని అన్నారు. ఈ పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్లాలని సూచించారు,ప్రభుత్వం వచ్చాక మొదటి సరిగా మన సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నందున ఈ సభకు మియాపూర్ డివిజన్ కార్యకర్తలు,నాయకులు సైనికుల్లా కదిలి వెళ్లడం జరిగింది ఈ పథకాలు ఎక్కువగా మహిళల గురించే ఉన్నాయని,ఈ సభకు మహిళలను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.ఎన్నికల్లో బీజేపీతోనే మనకు పోటీ ఉంటుందని,ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మన జిల్లాలో అడ్రెస్ ఉండదని అన్నారు. బీఆర్ఎస్ ఉన్న నాయకులు, కార్యకర్తలు ప్రజా పాలనలో కాంగ్రెసులోకి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గృహజ్యోతి పధకానికి 84,220 దరఖాస్తులు

## విద్యుత్ డిఇ వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గృహజ్యోతి పథకం మిర్యాలగూడ విద్యుత్ డివిజన్లో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు మిర్యాలగూడ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ ఐతగోని వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 13 మండలాలలో 1,33,674 మంది విద్యుత్ గృహ వినియోగదారులు ఉన్నారని, అందులో ఆహార భద్రత రేషన్ కార్డులు ఆధార్ నెంబర్ లింక్ చేసుకొని డివిజన్ వ్యాప్తంగా 84,220 మంది సుమారు 63 శాతం గృహ వినియోగదారులు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా గృహ జ్యోతి పథకం కింద రేషన్ కార్డు ఉన్నవారికి నెలకు 200 యూనిట్ ఉచిత విద్యుత్ మిర్యాలగూడ ఒన్ టౌన్ లో 25,934 మంది గృహ వినియోగదారులు ఉండగా 12,729 మంది ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారు. మిర్యాలగూడ టౌన్-2 పరిధిలో 14,760 మంది గృహ వినియోగదారులు ఉండగా 9,075 మంది గృహ వినియోగదారులు ఉచిత విద్యుత్ లబ్ది పొందేందుకు అర్హులన్నారు. మిర్యాలగూడ మండలం లో 15,669 గృహ మంది వినియోగదారులు ఉండగా 11, 623 మంది వినియోగదారులు ఉచిత ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. అడవి దేవులపల్లి లో 3,128 గృహ వినియోగదారులు 2,621, దామరచర్ల మండలంలో 11,024 మంది గృహవినియోగదారులు, 7,931 మాడుగుల పల్లి మండలంలో 7,832 మంది గృహ వినియోగదారులు, 6,559 త్రిపురారం మండలంలో 8,234 మంది గృహ వినియోగదారులు 6,668 మంది ఉచిత ప్రయోజనం పొందనున్నారన్నారు. వేములపల్లి మండలంలో 5,379 మంది గృహ వినియోగదారులు 4,219, హాలియా (అనుముల) మండలంలో 11,737 గృహ వినియోగదారులు 6,544 ఉచిత ప్రయోజనం పొందనున్నారన్నారు. తిరుమల్గిరి నాగార్జునసాగర్ మండలంలో 4,491 మంది గృహ వినియోగదారులు 1,950 ఉచిత ప్రయోజనం పొందుతున్నారు. నిడుమనూరు మండలంలో 9,138 మంది గృహ వినియోగదారులు 6,716 మంది ఉచిత ప్రయోజనం పొందనున్నారు. పెద్దవూర మండలంలో 6,674 మంది గృహ వినియోగదారులు 44 84 మంది ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారు. తిరుమలగిరి సాగర్ మండలంలో 4556 మంది గృహ వినియోగదారులు 3083 మంది ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారని వెంకటేశ్వర్లు తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా 200 యూనిట్ ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందేందుకుగాను రేషన్ కార్డు ఆధార్ నెంబర్ లింక్ చేయించుకున్న వారు 63% శాతం వరకు ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఈ నెల 29 వరకు అర్హులైన వారందరూ రేషన్ కార్డ్ ఆధార్ లింక్ చేయించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధిపొందవచ్చనిఆయన తెలిపారు. ఇండ్లలో కిరాయికి ఉన్నవారికి కూడా గృహజ్యోతి వర్తిస్తుందన్నారు. మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తం గా విద్యుత్ కొరత లేదని నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నామ న్నారు. వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. అధికారుల అనుమతి లేకుండా సిబ్బంది ఎల్ సి తీసుకోకూడదని ఆదేశాలు జారీ చేశామన్నారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**అక్షిత న్యూస్ రాయపర్తి**



మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులక%శీ%టి రవిందర్ రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే ప్రజలకూ ఇచ్చిన హామీలు నెరవేర్చడమే లక్ష్య%శీ%గా పనిచేస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా ప్రజలకు ఇచ్చిన హామీల్లోని ఆరు గ్యారెంటీలలో మరో రెండు గ్యారెంటీలు అర్హులైన కుటుంబాలకు ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే మహాలక్ష్మి పథకం రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే గృహజ్యోతి పథకం మంగళవారం నుంచి అమలు చేస్తున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిల చిత్రపటానికి పూలమాల వేసి, క్షీరాభిషేకం చేసి రాష్ట్ర ప్రభుత్వనికి మరియు కాంగ్రెస్ అధిష్టానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య ఎస్టీ సెల్ అధ్యక్షుడు గూగులోత్ శ్రీను మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగేశ్వరరావుమండల యూత్ అధ్యక్షులు ఎండి మహమ్మద్ పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ ప్రధాన కార్యదర్శి సోడపు శీను సిరికొండ కృష్ణారెడ్డి మాచర్ల ప్రభాకర్ ముద్రబోయిన వెంకన్న గోవర్ధన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి గబ్బెట బాబు ఇల్లందుల భగవాన్ కందికట్ల రాజయ్య వెంకటరెడ్డి మద్దెల వెంకన్న నరసింహారెడ్డి కోతి వీరన్న గారే బిక్షపతి గారే ఉప్పలయ్య స్వామి కుంట రాజు ఎండి గౌస్ రఫీ యాకన్న ప్రవీణ్ నవీన్ కృష్ణ విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చలో చేవెళ్ల సభకు జివిఆర్ ఆధ్వర్యంలో తరలిన కాంగ్రెస్ శ్రేణులు....




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

చేవెళ్ల లో జరిగే భహిరంగ సభకు శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు కూకట్ పల్లి డివిజన్ నుండి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దయెత్తున సభకు తరలి వెళ్లారు.

# పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -ఫోన్ కాలర్ నుంచి వచ్చిన ఎలాంటి లింకులను ఓపెన్ చేయొద్దు

## -ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఇటీవల ఆన్‌లైన్ మోసాలకు సంబంధించి కేసులు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సైబర్ మోసగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అమాయకులను బురిడీ కొట్టిస్తూ అనేక రకాలుగా నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే 292 ఫిర్యాదు వచ్చాయని తెలిపారు. కోటి నలబై లక్షల వరకు ఆన్‌లైన్ ద్వారా బాధితులు మోస పోయినట్లు తెలిపారు. ఇందులో నేరగాళ్ల ఖాతాలోకి వెళ్లకుండా 25 లక్షల వరకు ఫ్రిజ్ చేసినట్లు తెలిపారు. పోగొట్టుకున్న నగదు తిరిగి బాధితుల ఖాతాలోకి ఆరు లక్షల రూపాయలు వెళ్లినట్లు తెలిపారు. పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే ఖాతాల్లోని డబ్బులు దోచుకోవడమే కాకుండా ఫోన్లలోని రహస్య సమాచారాన్ని సైతం తస్కరిస్తారని పేర్కొన్నారు. కేవలం అవగాహనలేమి కారణంగా వ్యక్తిగత గోప్యత భద్రత కోల్పోతున్నారని తెలిపారు. సైబర్‌నేరగాళ్లు ఎదో ఆశ చూపి వల వేస్తుంటారని నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే మాత్రం వెంటనే సైబర్‌క్రైమ్ టోల్‌ప్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా మీ ఖాతాలో తిరిగి మీ నగదు పొందే ఆవకాశం వుంటుందని సూచించారు. తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్‌సీఎస్‌బీ) ఆధ్వర్యంలో 24/7 ఈ కాల్‌సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. ఈ సెంటర్‌కు వచ్చే కాల్స్‌ను మేనేజ్ చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీ సాఫ్ట్‌వేర్‌ను పోలీసులు ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా టోల్‌ఫ్రీ నంబర్‌కు వచ్చే కాల్స్ నేరుగా అక్కడ పనిచేసే సిబ్బందికి వెళ్తుంటాయని తెలిపారు. ఈ కాల్ సెంటర్‌కు ఆయా బ్యాంకుల రిస్క్‌మేనేజ్‌మెంట్ టీమ్‌లు అనుసంధానమై ఉంటాయని. సైబర్‌నేరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, తమ వైపు నుంచి తక్షణ చర్యలు తీసుకునేందుకు రిస్క్‌మేనేజ్‌మెంట్ టీమ్స్‌ను అందుబాటులో ఉంటాయని తెలిపారు. దీంతో కాల్‌సెంటర్ నుంచి సమాచారం వెళ్లగానే ఆయా బ్యాంక్ రిస్క్ మేనేజ్‌మెంట్ టీమ్స్ అప్రమత్తమై బ్యాంకు ఖాతాల ఆధారంగా డబ్బు ఎక్కడికి వెళ్లిందనే విషయాన్ని గుర్తించి, ఆ ఖాతాలను ఫ్రీజ్ చేస్తారని తెలిపారు. నేరగాళ్లు ఆ ఖాతాల్లో నుంచి డబ్బు డ్రా చేయకుండా ఉంటే అందులో ఉండే నగదు కూడా ఫ్రీజ్ అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అప్లికేషన్స్ మోసాలు ఆన్‌లైన్ జాబ్ మోసాలు కస్టమర్ కేర్ మోసాలు క్రెడిట్ డెబిట్ కార్డ్ మోసాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో ఆధార్ ప్రామాణీకరణ మోసాలు ఇలా అనేక రకాలుగా మోసం చేసినట్లు తెలిపారు. ఇప్పటికి సైబర్ క్రైమ్ పోలీసులు అనేక కార్యక్రమాల ద్వారా యువతకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

# పోలీస్ కమిషనర్ ను మర్యాపూర్వకంగా కలిసిన నూతన సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు





**వరంగల్,అక్షిత బ్యూరో:**

దుగ్గొండి, పర్వతగిరి సర్కిల్ పోలీస్ స్టేషన్లకు నూతన నియమించబడిన సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు రాజగోపాల్, శ్రీనివాస్ లు మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ను మార్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కలను అందజేశారు.

# పోలింగ్ రోజున మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

## విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి.

## జిల్లా ఎన్నికల అధికారి,

## కలెక్టర్ ఎస్ వెంకట్రావు..

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో వచ్చే లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ఆదిశగా విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌ఎస్ వెంకట్రావు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ రోజున పోలింగ్ బూతులలో ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని జాగ్రత్తగా పరిశీలించి విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. పోలింగ్ బూతులో చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలన చెసుకోవాలని అలాగే పోలింగ్ బూతు లోపల, బయట నిరంతరం సూక్ష్మ పరిశీలన చేస్తుండాలని తెలిపారు. గత శాసన సభ ఎన్నికలలో విధులు సమర్ధవంతంగా నిర్వహించారని , పూర్తి స్థాయి లో శిక్షణ తీసుకొని సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మైక్రో అబ్జర్వర్లు జనరల్ అబ్జర్వర్ల ఆధ్వర్యంలో పని చేయాల్సి ఉంటుందని, ప్రతి పోలింగ్ బూతు కి ఒక మైక్రో అబ్జర్వర్ నియమించడం జరుగుతుందని, విధులు నిర్వహించే సమయంలో తప్పకుండ గుర్తింపు కార్డు ధరించి ఉండాలని సూచించారు. పోలింగ్ ముందు రోజే మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఈవీఎం లు అమర్చే విధానాన్ని, మాక్ పోలింగ్ విధానాన్ని, ఓటర్లు ఓటింగ్ చేసే విధానం, అదేవిధంగా పోలింగ్ ఎజెంట్ల నియామకాన్ని క్షుణ్ణంగా పరిశీలన చెయాలని సూచించారు. ముఖ్యంగా పోలింగ్ అధికారుల పని విధానాన్ని పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ బూతులో వెళ్తున్న వారికి ఓటర్ గుర్తింపు కార్డు, ఇతర సమానమైన గుర్తింపు కార్డులు ఉన్నాయా లేదా గమనించాలని అన్నారు. ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించారా లేదా చూడాలని అన్నారు. ప్రతి రెండు గంటలకు ఒక్కసారి ఓటింగ్ శాతంని తెలుసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవాంఛిత సంఘటనలు జరుగుతున్నాయా గమనిస్తూ ఉండాలని, పోలింగ్ అధికారి పోలింగ్ బూతు లో జరిగే అంశాలను పీ వో డైరీ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలిస్తూ ఉండాలని అన్నారు. అదే విధంగా పోలింగ్ ఏ సమయానికి ప్రారంభం, ఏ సమయానికి ముగుస్తుందో నమోదు చేయాలని అన్నారు. ఒకవేళ సమయం ముగిస్తే ఎంతమంది క్యూలో నిలబడి ఉన్నారో వారికి స్లిప్ లు ఇచ్చారా లేదా అని గమనించాలని సూచించారు. పోలింగ్ ముగిశాక ఈవీఎం.లను, సరిగా సీల్ చేసారా లేదా అదేవిధంగా ఫారం లు సరిగా నింపారా లేదా అనే అంశాన్ని రిపోర్ట్ లో నమోదు చేయాలని సూచించారు. తదుపరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్లు చేపట్టే విధి విధానాలపై మాస్టర్ ట్రైనర్స్ ఈ సందర్భంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో ట్రైనింగ్ నోడల్ అఫిసర్ డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, ఎల్డిఎం బాపూజీ, ఎన్నికల పరివేక్షకులు శ్రీనివాస రాజు,రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్స్ వి రమేష్,పి వెంకటేశ్వర్లు,సి హెచ్ శ్రీనివాస్, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్...!

## -ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి.

## -మీ లక్ష్యం దరికి తప్పక చేరుస్తుంది...!!

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



నేడు పరీక్ష రాస్తున్న ఇంటర్ విద్యార్థులు ఎటువంటి ఆలోచనలను మనసులోకి రానివ్వకుండా, ఒత్తిడిలకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని కోరుతూ ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు... ఈ సందర్భంగా మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం మీకు అందాలని కోరుకుంటున్నాను..మీ భవిష్యత్ కు కీలకమైన మలుపు ఇది..పరీక్ష హాల్ కు సకాలంలో చేరుకోండి.. ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి.మీ లక్ష్యం దరికి తప్పక చేరుస్తుందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు...

# నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న 44 వాహనాలు సీజ్ : ట్రాఫిక్ ఏసీపీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలో నంబర్ ప్లేట్ లేకుండా చక్కర్లు కొడుతున్న 44 వాహనాలు సీజ్ చేసిన్నట్లు ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలో నిబంధనలు అతిక్రమించి రోడ్లపై నడుపుతున్న వాహనాలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ తనిఖీలో భాగంగా ఈరోజు పలు కూడళ్ళలో నెంబరు లేకుండా రిజిస్టర్ లేని వాహనాలపై కేసులకు జరిమానా విధించినట్లు తెలిపారు. నెంబరు ప్లేట్ ట్యాంపరింగ్ చేసిన స్పోర్ట్స్ బైక్ పై కేసు నమోదు చేసేందుకు ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న వారు చలనాల నుండి తప్పించుకోవడంతో పాటు ట్రాఫిక్ పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు రిజిస్ట్రేషన్ నంబర్ లోని టీఎస్ ఏపీ అక్షరాలతో పాటు చివరి రెండు నంబర్లు కనిపించకుండా స్టిక్కర్స్ ప్లాస్టర్స్ మాస్క్ లు వేస్తున్నారని తెలిపారు. కొన్ని వాహనాలకు ముందు నంబర్ ప్లేట్ కరెక్ట్ గా ఉన్నప్పటికీ వెనుక నంబర్ ప్లేట్ మాత్రం బెండ్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి రాంగ్ నెంబర్ ప్లేట్లతో రోడ్లపై ఇష్టమొచ్చినటుగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని పెర్కొన్నారు. నంబర్ లేని బైక్స్ పై చైన్ స్నాచర్లు నేరాలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. నంబర్ ప్లేట్ లేని వికృతమైన నంబర్ ప్లేట్‌లను కలిగిన వాహనాలపై 420/511 మరియు ఎంవీ చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలోనే 203 వాహనాలకు జరిమానా విధించడం జరిగిందని, మళ్లీ పునరావృతం ఆయితే కేసులు నమోదు చేస్తునట్లు తెలిపారు.




# ప్రతి విద్యార్థి కష్టంగా కాకుండా ఇష్టంగా చదివాలి....

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థులు నిరంతరం కష్టపడాలి

మొదటి స్థానంలో నిలిచే విధంగా విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి

జనగామ విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటాలి

జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున.....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రతి విద్యార్థి కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉజ్వలమైన భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేసుకోవాలని జనగామ మునిసిపల్ చైర్పర్సన్ పోకల జమున అన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో మనసున్న మహారాజు విద్యా సంస్థల అధినేత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వితరణ చేసిన పరీక్షా సామాగ్రిని జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున బి ఆర్ ఎస్ నాయకులు పళ్ళ రాజేశ్వరరెడ్డి గారి ఆదేశానుసా రం పలు పాఠశాలలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి తల్లి తండ్రి తమ తమ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు ప్రోత్సహించాలని అన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ప్రతిక్షణం వారిపై ఓ కన్నేసి ఉంచాలని అన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థులను టీవీలకు ఫోన్లకు సినిమాలకు విందులకు వినోదాలకు దూరంగా ఉంచాలని సూచించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వితరణ చేసిన పరీక్షా సామాగ్రిని జనగామ ఏబీవీ హై స్కూల్, జనగామ ప్రిస్టన్ ఇనిస్ట్యూట్ పాఠశాల, జడ్పీహెచ్ఎస్ (బి )జనగామ, ప్రభుత్వ పాఠశాల జనగామ, జెడ్ పి ఎస్ ఎస్ (జి) జనగామ, పాఠశాలలలోని 179 మంది విద్యార్థులకు ( పెన్నులు, జామెంట్రీ బాక్స్ పెన్సిల్స్ ఎగ్జామ్ ప్యాడ్స్ హాల్ టికెట్ కవర్స్) పరీక్ష సామాగ్రిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రేమలతారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రాజేందర్ బిఆర్ఎస్ నాయకులు ,దిశా కమిటీ మెంబర్ రావెల రవి, అనిత,నీల రమ్మనోహర్, నాగరాజ్ తిప్పారపు విజయ్, చిరంజీవి ,శివ ,మీడియా ఇంచార్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

**జనగామ కు పల్లా ఎమ్మెల్యే కావడం ఒక వరం**

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఆలోచించే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ కు రావడం ఒక వరమని బీఆర్ఎస్ నాయకుడు నీల రామ్ మనోహర్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం లేకుండా ఎమ్మెల్యేగా గెలిచి వాగ్దానాలు చేసిన ప్రతి పనిని తూచా తప్పకుండా పూర్తిచేసే దమ్మున్న నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అని , జనగామ నియోజకవర్గం పేరు చెప్తే చాలు హైదరాబాద్ నీలిమ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తూ పేద ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప మనసున్న మహారాజని అన్నారు. వైద్యమే కాకుండా విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం పరీక్షా సామాగ్రిని అందించి , నిరు పేద విద్యార్థుల రేపటి భవిష్యత్తు కోసం తమ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను , విద్యల్లో ప్రతిభ కనబరిచిన వారికి తమ విద్య సంస్థల్లో రాయితీ అందించేందుకు సిద్ధంగా ఉన్నాడని జనగామ చరిత్రలో ఇప్పటివరకు ఇలాంటి ఎమ్మెల్యేను ఏనాడు చూడలేదని ఇక చూడబోమని అన్నారు.






# ప్రజాస్వామ్య బద్ధంగానే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి ఎన్నిక జరగాలి...!!

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె నరేష్...

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రములో గత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన సమయంలో జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీటు కైవసం చేసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఊహాగానాలు వినిపించాయి. కానీ అనూహ్యంగా, పల్లా అక్రమాలకు తోడు కొంత మంది కాంగ్రెస్ పార్టీ ఇంటి దొంగలు కూడా తోడై జనగాం లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణమయ్యారు. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నది బచ్చన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నరేష్ అన్నారు. ఈ నేపథ్యంలో, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్ష పదవి విషయంలో చాలా జాగ్రత్త గా ఆలోచన చేసి, అన్ని విధాలా సరైన వ్యక్తికే వచ్చేట్లు చూడడం మరియు పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా అనగా ఓటింగ్ పద్ధతిలో ఎన్నికయ్యేట్లు చూడాల్సిన అవసరం వుంది. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాల నుండి కష్టపడిన నాయకులలో నుండే సరైన అభ్యర్థిని మండల అధ్యక్ష పదవికి ఎంపిక చేసి , తద్వారా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కోరుతున్నాము. బచ్చన్నపేట మండలములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి పదవి ఎన్నిక ఉన్నందున, సుమారుగా పది మంది నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి పదవిని ఆశిస్తున్నారు. ఇందులోనైన జిల్లా నాయకత్వం వారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కష్టపడిన వారిని గుర్తించి, వారిలో ఆశావహులను గుర్తించి ప్రజాస్వామ్య బద్దంగా అనగా ఓటింగ్ విధానంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిని ఎన్నుకొని, ఇక ముందు వచ్చే ఎన్నికలలోనైనా విజయం వైపు పయనించే దిశగా ముందుకు పోవాలని కోరుతున్నాము. జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి విషయంలో సీనియర్ నాయకులకు, కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి కాకుండా అసెంబ్లీ ఎన్నికలు వచ్చే సరికి కాంగ్రెస్ పార్టీలో ప్రత్యక్షమైన నాయకులకు, అగ్రవర్ణాల వారికే బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని కట్టబెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వార్త నిజమే అయితే కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. జనగామ నియోజకవర్గం అధిష్టానం ఆదేశాల మేరకు, అధిష్టానం వారు ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ 15 మంది సభ్యుల ద్వారా బచ్చన్నపేట మండలంలో గత పదిహేను రోజులుగా, ఐదు గ్రామాలు మినహా అన్ని గ్రామాలలో, గ్రామంలోనే సమావేశం ఏర్పాటు చేసి, కార్యకర్తల అభిప్రాయాలు, సూచనల మేరకు కొన్ని గ్రామాలలో ఏకగ్రీవంగా, మరికొన్ని గ్రామాలలో న్యాయబద్ధమైన ఓటింగ్ విధానం వల్ల గ్రామ శాఖ అధ్యక్షులను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. కానీ బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి సుమారుగా పది మంది సీనియర్ నాయకులు మండల పదవి పై ఆశపడుతున్నందున ఇట్టి విషయంలో కూడా ఏకపక్ష మరియు పక్షపాత ధోరణి అవలంబించకుండా, న్యాయమైన మరియు ప్రజాస్వామ్య బద్ధమైన విధానంలో, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ నాయకులు అందరి సమక్షంలో (ఓటింగ్) విధానం ద్వారా మండల అధ్యక్ష పదవిని ఎన్నుకుంటే బాగుంటుందని, తద్వారా రాబోయే పార్లమెంటు, జెడ్పిటిసి , ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో ఘన విజయాల దిశలో ముందుంటామని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విన్నపం...



# మేడారం జాతరలో వైఫల్యం చెందిన రాష్ట్ర ప్రభుత్వం

వరంగల్ ,అక్షిత బ్యూరో:



39 వ డివిజన్ ఏకాశీలానగర్లోతెలంగాణ కుంభమేళా అయిన మేడారం సమ్మక్క సారలమ్మ (వనదేవతల జాతర ) ఈసారి చాలా వైఫల్యాలకు లోను అయిందని .ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు అన్నారుఎవరికి వారే యమునా తీరే అయినట్టుగా కొంతమంది ఉన్నతాధికారులకు మేడారం జాతర పిక్నిక్ గా మారిందని?వందల కిలోమీటర్ల దూరం నుండి వచ్చిన భక్త జనానికి త్రాగు నీరు, రవాణా, ట్రాఫిక్, పారిశుద్ధ్యం ,అమ్మవార్ల దర్శనం చాలా లికష్టమయ్యాయనీ 2022 అప్పటి ప్రభుత్వం 75 కోట్లు మంజూరు చేయగా ఇప్పటి ప్రభుత్వం 110 కోట్లు మంజూరు చేసిన భక్తుల సౌకర్యాలు కల్పించకపోవడం వలన అమ్మ వార్లను దర్శించుకునే వారికి నానా కష్టాలు ఎదురయ్యాయని లేవు లేవు అంటూనే వేల సంఖ్యలో విఐపి, వివిఐపి పాసులు ఇవ్వడం ద్వారా ఆటోలకు, జీపులకు పెట్టుకొని రావడం జరిగింది బస్సులలో వచ్చిన భక్తులకు గంటల తరబడి దర్శనానికి నిలబడి ఇబ్బందుల పాలయ్యారు కొంతమందికి గాయాలయ్యాయని లికొంతమంది క్యూ లైన్ లో నిలబడలేక సొమ్మసిల్లి పడిపోవడం జరిగిందనీ జంపన్న వాగులో స్నానాలకు చాలా ఇబ్బంది ఏర్పడటం. బోరు బావుల వద్ద మంచినీటి సౌకర్యాలు సౌకర్యార్థం లేక జనం ఎగబడి తొక్కిసలాట గుర్రై కొంతమంది భక్తులకు దెబ్బలు కూడా తాకిన సందర్భాలు చాలా ఉన్నాయి ఒక వాటర్ బాటిల్ 40 రూపాయల చొప్పున అమ్మడం దోచుకున్నోడికి లిదోచుకున్నంత ఈ సంవత్సరం ఒక కోడి ధర 750 రూపాయల నుండి 800 రూపాయలకు పలకడం చాలా విడ్డూరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో 39 వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల రవీందర్ భాజపా కార్యకర్తలు చిట్ల వేణు. రాము. సందీప్. కూరపాటి రాకేష్ పాల్గొన్నారు.

# డిఎస్పి కె.శివరాంరెడ్డిను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ సభ్యులు



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

నల్లగొండ సబ్ డివిజన్ నూతన డిఎస్పి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.శివరాంరెడ్డి ను ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈయొక్క కార్యక్రమంలో సంస్థ సభ్యులు బోయిని మహేష్,గిరి,రాజు,ఎల్లాచారి లెనిన్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి లోక్ సభ పార్లమెంటు నుండి మాజీ మంత్రి,బీసి బిడ్డ ఈటెల రాజేందర్ పోటీ



అక్షితన్యూస్ ఘట్కేసర్ మంగళవారం 27

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని మల్కాజిగిరి లోక్ సభ పార్లమెంట్ భాజపా అభ్యర్థిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ పోటీ చేయనున్నట్లు సమాచారం,దాదాపు భాజపా అధిష్టానం ఆయనకు సిటు ఖరారు చేసినట్లు తెలుస్తుంది,ఆసియాలోనే అతిపెద్ద లోక్ సభ పార్లమెంటు నియోజకవర్గం అయిన మల్కాజిగిరి నియోజకవర్గం గత కొంత కాలంగా రాజకీయ నాయకులకు రాజకీయంగా కలిసి వస్తుంది,గతంలో ఇదే నియోజకవర్గం నుండి ఎంపి గా పనిచేసిన రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ఇప్పుడు ముఖ్యమంత్రి,అలాగే ప్రస్తుత మేడ్చల్ బి ఆర్ ఎస్ ఎమ్ ఎల్ ఏ మల్లారెడ్డి కూడా ఇదే నియోజకవర్గం నుండి ఎంపి గా పని చేసి తెలంగాణ రాష్ట్రానికి కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు,ఇలా చెప్పుకుంటే పోతే చాలా మంది రాజకీయ నాయకులను మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం ఉన్నత స్థానల్లో నిలిపింది,ఇకపోతే టికెట్ విషయానికొస్తే ఈ నియోజకవర్గం టికెట్ కోసం ఎంతోమంది ఆశలు పెట్టుకోగా ఊహించని విధంగా ఒక బీసీ ముదిరాజ్ సామజికవర్గానికి చెందిన వ్యక్తి ఈటెల రాజేందర్ కు కేటాయించడం పట్ల బహుజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

# ఆత్మకూరు ఎస్సై ప్రసాద్ పై సస్పెన్షన్ వేటు

వరంగల్ ,అక్షిత బ్యూరో

హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ జి ప్రసాద్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన్ను సస్పెన్షన్ చేస్తూ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామంలో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు కొందరు జై తెలంగాణ నినాదాలు చేసినందుకు పోలీసులు తప్పుడు కేసులు బనాయించి ఆత్మకూరు, దామెర మండలాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారని, విచక్షణ రహితంగా థర్డ్ డిగ్రీ ఉపయోగించి చితకబాదిన అక్రమ కేసులు బనాయించిన పోలీస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో పాటు ఇతర నేతలు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సీపీ అంబర్ కిషోర్ ఝూ విచారణకు ఆదేశించారు. ఇదే సమయంలో బాధ్యులైన పోలీస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న ఆత్మకూరు మండల కేంద్రంలో ఆందోళనకు బీఆర్ఎస్ పార్టీ ఛలో ఆత్మకూరు కార్యక్రమం నిర్వహణకు పిలుపు ఇచ్చింది. ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆత్మకూరు ఎస్సై ప్రసాద్ ను విధుల నుంచి సస్పెన్షన్ చేస్తూ సిపి అంబర్ కిషోర్ జా తాజాగా ఉత్తర్వులు విడుదల చేశారు.

# మార్చి 1న జరిగే జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయండి

## కొండమడుగు నర్సింహ్మ పిలుపు

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

మార్చి 1వ తేదీన సుందరయ్య భవన్, భువనగిరిలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ ను సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేసినారు. కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేయాలే కుట్రలో భాగంగా ప్రతి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తు కొత్త కొత్త జీఓలు తెచ్చి కూలీల సంఖ్య తగ్గిస్తూ చేసిన పనులకు వారంవారం వేతనాలు ఇవ్వకుండా, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు తగ్గిస్తూ చట్టానికి ఉన్న హక్కులను అన్నింటినీ తొలగిస్తూ కూలీల జీవితాలతో చెలగాటమాడుతున్న పరిస్థితి ఉన్నదని దీనికి వ్యతిరేకంగా ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం, ఇళ్ల స్థలాల కోసం మార్చి 1 నుంచి 20 వరకు జిల్లావ్యాప్తంగా సర్వేలు చేసి తీసుకోబోవు పోరాటాల గురించి ఈ వర్క్ షాప్ లో చర్చిస్తున్నామని ఈ వర్క్ షాప్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ మండల జిల్లా నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# కాంగ్రెస్ పాలనతో ప్రజలకు న్యాయం

-కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం/అక్షిత బ్యూరో :



రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కొనిజర్ల మండల నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. నాటి వైయస్సార్ పాలనను మరిపించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉంటుందన్నారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు ధరణిలో పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం, ప్రభుత్వ ఉద్యోగాల కల్పన తదితర పనులతో పాటు ఆరు గ్యారెంటీ హామీలను ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని ఆయన అన్నారు.

# కూన సత్యంగౌడ్ నేతృత్వంలో ఛలో చేవెళ్ల సభకు తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

27 వ తారీఖుమంగళ వారం కాలేజ్ మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఎ న్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా మరో రెండు ఉచిత పథకాలు 200 యూ నిట్లు ఉచిత విద్యుత్,రూ.500 గ్యాస్ పథకాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి .ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేయనున్న తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం విశిష్ట అతిథి ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్ర మార్క,సభాధ్యక్షులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొనే సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి పాల్గొన్నారు హైదర్నగర్ 123 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యంగౌడ్ అధ్వర్యంలో మధ్యాహ్నం 1.00గంటకు గచ్చిబౌలి ఓఆర్ఆర్ టోల్ ప్లాజా కంటే ముందు కలిసి సభాస్థలికి బయలుదేరి వెళ్లారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఈ కార్య క్రమంలో పాల్గొని విజయవంతం కావడం జరిగింది శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , హైదర్నగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియ ర్ నాయకులు కూన సత్యంగౌడ్ ఆధ్వర్యంలో 1 బస్సు 2 ఇన్నోవా లు,తీసుకెళ్ళినట్లు కార్యక్రమానికి ముందు గా



సభా స్థలికి చేరుకున్నామ నితెలిపారు.కార్యక్రమానికిజయప్రదం చేసిన ప్రతి ఒక్క రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.హైదర్నగర్ డివిజన్ నుండి చేవెళ్ల కు బయలుదేరిన వారిలో జర్నలిస్ట్ మారుతికుమార్, కావూరి ప్రసా ద్,వెంకట్, శేరిలింగంపల్లి మైనారిటీ యూత్ నాయకులు ముజ్జుబా య్,షేక్ ఫయూమ్,మహేష్ ముది రాజ్, షేక్ అప్రోచ్,షేక్చాంద్, సాదా జ్యోతి,అరుణ,తదితరులు పాల్గొన్నారు.

# నోరు జారితే నాలుక కోస్తాం.

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి. దేవులపల్లి యాదగిరి.



**నంగునుర్, అక్షిత ప్రతినిధి:**

నిన్న ప్రజాహితయాత్రలో రవాణా మరియు బీసీ సంక్షేమమంత్రి పొన్నం ప్రభాకర్ పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను నిరసనగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నంగునూర్ మండల కేంద్రం లో బండి సంజయ్ దిష్టి బొమ్మ ఫ్లెక్సీ దహనం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం ఎంపీ ఐన బండి సంజయ్ ఒక్కసారి కూడ ప్రజల అభివృద్ధి కోసం కానీ ప్రజల సమస్యలు కానీ పట్టని చేతకాని దద్దమ్మ అనునిత్యం ప్రజల కోసం హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ పైన వారి కుటుంబ సభ్యుల పైన చేసిన అనుచిత వాఖ్యలను మేము తీవ్రంగా కండిస్తునం అన్నారు. పొన్నం ప్రభాకర్ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి కరీంనగర్ జిల్లా లో మంత్రి కి వస్తున్నా ఆదరణ చూసి బండి సంజయ్ ఆటలు సాగవని ఓటమి భయం తోనే సంజయ్ మూర?ంగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం బండి సంజయ్ కరీంనగర్ జిల్లా కు మంచి చేసిఉంటే అంత ఎందుకు భయపడుతున్నాడో సమాధానం చెప్పాలని నిలదీశారు.పొన్నం పైన వారి తల్లి పైన పిచ్చికుతాలు కూసిన బండి సంజయ్ తక్షణమే క్షేమపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మరోసారి ఇలాంటి వాక్యాలు చేస్తే అరగుండు కొట్టించి గాడిద మీద ఊరేగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మండలం పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్, అచ్చిన సత్తయ్య, గాండ్ల రమేష్, గోనెపల్లి శివప్రసాద్,,జంగిటి శ్రీనివాస్,దాసరి కిషన్,రాగుల కనకయ్య. అనరాజు రాజు,జాప ఘనపరం రమేష్,అనుముల జైపాల్ రెడ్డి, భోజు రమేష్, చిలిలుక శేఖర్ రెడ్డి,దేవులపల్లి శంకర్,లు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల్ భవిష్యత్ పై పల్లా దృష్టి....!

**-ప్రభుత్వ పాఠశాల్లో ఎగ్జామ్స్ కిట్ల అందజేత...!!**

**-టెన్త్ స్టూడెంట్స్ 10/10 జీపీఏ సాధించాలి....!!!**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్ష.....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

విద్యా, వైద్యం ప్రధాన ధ్యేయంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముందుకు వెళ్తున్నారు. ఓ వైపు నీలిమా హాస్పిటల్ ద్వారా వైద్య సేవలందిస్తూనే మరో వైపు అనురాగ్ యూనివర్సిటీ ద్వారా విద్యనందిస్తున్నారు. ఇందులో భాగంగానే జనగామ నియోజవర్గ పరిధి సర్కారు స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు దృష్టి సారించారు. వారిని ప్రోత్సహించడంలో భాగంగా తన వంతుగా విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను అందిస్తు అండగా నిలుస్తున్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థి జీవితంలో కీలకమని, త్వరలో జరగబోయే పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు.




**-విద్యార్థులు కష్టపడి కాదు..ఇష్టపడి చదవాలి:(ఎమ్మెల్యే పల్లా )...**

జీవితంలో ఉన్నత స్థానాల్లో ఉండాలంటే విద్య వల్లనే సాధ్యం..విద్యార్థులు కష్టపడి కాదు..ఇష్టపడి చదవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండాలని, తన వంతుగా పరీక్షలకు ఉపయోగపడే





విధంగా మంగళ వారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నియోజక వర్గం లోని జనగామ, బచ్చన్న పేట, తరిగొప్పుల, నర్మెట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణి కార్యక్రమం చేపట్టారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందచేశారు..అనంతరం విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడారు. బంగారు భవితకు పునాది అయినటువంటి పదవ తరగతి పరీక్షలు బాగా రాయాలని రాబోయే రోజుల్లో మీరు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే పల్లా కోరారు...



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పిన్నాయిపాలెం నందు స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల పాత్రలలో విద్యార్థులు ,చురుకుదనాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సన్నిల అంజయ్య మాట్లాడుతూవిద్యార్థినీ విద్యార్థులు నిర్వర్తించిన బాధ్యతల ప్రకారంగానే భవిష్యత్తులో మీ కలల్ని సాకారం చేసుకోవాలనిఅన్నారు .విద్యార్థులు చిన్ననాటి నుండే ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని ఆ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు. బాల్యం నుండి విద్యార్థులు కష్టపడి ఒక ప్రణాళికను ఏర్పరచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కస్తూరి కిషన్ ప్రసాద్,బాలె ఆనంద్,బామ్లు భార్గవి బాయి,రెబ్బ మాధురీ,భవాని,చింత మధు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పను లను పర్యవేక్షించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో పూర్తయినా సిసి.రోడ్డు నిర్మాణం పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ రాజీవ్ గృహకల్ప వార్డు మెంబర్ శ్రీకళ, స్థానిక నాయకులు, మహిళా నాయకురాళ్ళతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో సిసి. రోడ్ల నిర్మాణానికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. స్థానికవాసులు మిగిలిన సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, స్థానికవాసులు కాలనీలోని సమస్యలను రాగం నాగేందర్ యాదవ్ కు విన్నవించగా పరిష్కరిస్తానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాన డ్రైనేజీ సమస్యలను సత్వరమే చర్యలు చేపట్టే విధంగా వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి తో స్వయంగా చర్చించి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ, యోగి, మహేందర్, సుధాకర్, బసవయ్య, షఫీ, హరి, శ్రీను, సురేష్, సత్తర్, వెంకట్ రెడ్డి, కుటుంబ రావు, జమ్మయ్య, మహిళా నాయకురాళ్లు దీప, కుమారి, సుధారాణి, గౌసియా, ఫాతిమ, శశికళ, సుజాత, స్వరూప, కళ్యాణి, లక్ష్మి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో మార్చి 5 న క్రషింగ్ ముగింపు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం లో మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఈ సీజన్ లో క్రషింగ్ మార్చి 5 న ముగించుటకు నిర్ణయిచారని యజమాన్యం ప్రకటించింది. రైతు సోదరులు తమ తమ కమతములలోని చెఱకు నరికి మార్చి 5 లోపల ఫ్యాక్టరీకి సరఫరా చేయాలని తెలిపారు. నిర్ణీత సమయములో తమ కమతముల లోని మొత్తం చెఱకును సరఫరా చేయుటకు



రైతు సోదరులు పూర్తి కృషి చేయాలన్నారు. మార్చి 5 తరువాత మిగిలిన చెఱకు కు ఫ్యాక్టరీ బాధ్యత వహించదన్నారు. రైతు సోదరులు ఈ విషయమును గమనించి మీ చెఱకు సకాలములో పూర్తి చేసుకొని ఫ్యాక్టరీ మేనేజ్మెంట్ కి సహకరించాలని కోరారు.

## సంక్షేమ సంఘాలు అభివృద్ధిపై దృష్టి సారించాలి...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

సంక్షేమ సంఘం ఏర్పడిన వారు స్థానికంగా అభివృద్ధి విషయంలో దృష్టి సారించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని అల్లాపూర్ డివిజన్ గణేష్ నగర్ కి రెండవసారి అధ్యక్షునిగా ఎన్నికైన పన్నాల రాజశేఖర్ రెడ్డి వారి బృందం మంగళవారం వివేకానందనగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘాల వారు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పన్నాల రాజశేఖర్ రెడ్డి,కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పెన్షన్ పెంపు హామీని వెంటనే నెరవేర్చాలి

### వికలాంగులకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించాలి

### ఆత్మగౌరవం హక్కుల సాధన కోసం ఉద్యమించాలి.

### ఎన్.పి.ఆర్.డిజిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వలిగొండ మండల టౌన్ హెడ్ కోటర్ లో మార్కెట్ చర్చి కాలనీ నెమలి కాల్వ గ్రామాలలో ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగుల పెన్షన్ 6000 ఇస్తామని పొందుపరచడం జరిగింది. ఈ హామీను వెంటనే నెరవేరించాలి అదేవిధంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా వికలాంగు లకు ఉచిత విద్య వైద్యం అందించాలని 2016 ఆర్పిడి చట్టం ప్రకారం తీవ్రవైతల్యంతో బాధపడుతున్న వికలాంగుల సహాయకులకు 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని వారి సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. కార్యక్రమంలో వలిగొండ మండల అధ్యక్షులు ఎర్ర బజార్ జిల్లా నాయకురాలు బర్ల పార్వతి జిల్లా నాయకులు బలుగూరి అంజయ్య దక్షిరాలు మార్కెట్ చర్చి కాలనీ అధ్యక్షురాలు ఎదురుగట్ల కొమరమ్మ కార్యదర్శి ఎదురుగట్ల రవి ఏ అంజమ్మ ఏ ఈశ్వరమ్మ అంజయ్య ఎదురుగట్ల శ్రావణి నెమలి కాల్వ గ్రామ అధ్యక్షులు నిలిగొండ శివ గ్రామ కార్యదర్శి పిట్టల మహేందర్ పిట్టల సమ్మయ్య వంగా కుమార్ ఒంగోలు అంజయ్య సుంకర్ సత్తయ్య గడ్డం రఘు వంగాల సాయమ్మ బంగ్లా బుచ్చమ్మ ముద్రి ఎల్లమ్మ గడ్డం సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ, మాదిగ ఉపకులాలకు సముచితమైన స్థానం కల్పించి ఆదుకోవాలి

### కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేయాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

రెండు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేస్తున్నామని మాదిగ,మాదిగ ఉపకులాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సముచితమైన స్థానం కల్పించి ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణకై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కి వ్యతిరేకంగా మాదిగ,మాదిగ ఉపకులాల జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సులో మాదిగలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో, ఎమ్మెల్సీ స్థానాల్లో సముచితమైన స్థానం కల్పించాలని, యూనివర్సిటీ లలో వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ గా అవకాశం కల్పించాలని తీర్మానం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మాదిగలకు మూడెకరాల భూమి ఇవ్వకుండా అన్యాయం చేసిందని,సబ్ ప్లాన్ కల్పించాలని, తాతలు కాలం నుంచి సేద్యం చేస్తున్న పేదల భూములను లాక్కుందని ఆవేదన వ్యక్తంచేశారు. దళిత బంధు పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పేరుతో కాలయాపన చేస్తుందని తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో మందకృష్ణ మాదిగ మాదిగజాతిని రెండు దశాబ్దాలపైగా మోసం చేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు సంద్ర పల్లి వెంకటయ్య, మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మేడి రమణ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కునుకు జానయ్య, నియోజకవర్గ అధ్యక్షుణడు పల్లె లక్ష్మణ్,దుబ్బ రమేష్,వెంకటయ్య, మేడి అంబేద్కర్, ఉపేందర్, ప్రసాద్, కొత్త పల్లి శ్రీనివాస్, సుధాకర్,జీవన రత్నం,మక్కంటి, వెంకన్న,కునుకు ప్రశాంత్,చింత సైదులు,తడకమల్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

### నేటి నుంచి పరీక్షలు షురూ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సీసీ కెమెరాల నిఘాలో, పక్కడ్బంది ఏర్పాట్ల మధ్య తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులకు అనుమతించమని ఇంటర్ బోర్డు అధికారులు కఠిన నిబంధనలను అమలు చేస్తున్న విషయం విధితమే. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను అనుమతించరని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు పేర్కొన్నారు. ఇంటర్ పరీక్షలలో ఒక విద్యార్థికి బదులు మరో విద్యార్థి పరీక్ష రాసిన, ఎవరైనా పరీక్షల్లో కాపీ కొట్టిన అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఇంటర్ బోర్డు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇంటర్ పరీక్షలలో మిర్యాలగూడ పట్టణంలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చర్చి రోడ్డులోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సాకేత (కె.ఎల్.ఎన్ బాలికల) కళాశాల, సీనాప్సి జూనియర్ కళాశాల, టాకా రోడ్డులోని శ్రీ గౌతమి జూనియర్ కళాశాల, హనుమాన్ పేట బైపాస్ రోడ్డులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (పాత వాసవి కళాశాల భవనం) పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్, ప్రతి 24 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బంది, మంచినీటి సౌకర్యం కల్పించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షలు జరిగే సమయం వరకు జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని అధికారులు కోరారు.